


## ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 16, డిసెంబర్ 2024 16 పేజీలు





# రైతులకు.. శుభవార్త

## సంక్రాంతి నుంచి రైతు భరోసా..

- పరిశ్రమాభివృద్ధికి నాలుగు విమానాశ్రయాల ఏర్పాటుకు రంగం సిద్ధం
- రాష్ట్ర అప్పులపై బీఆర్ఎస్‌ది అనవసర రాద్ధాంతం
- బీఆర్ఎస్ నాయకుల విమర్శలు అర్థరహితం
- బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు తెస్తే....
- వాటిని తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసింది..
- ఈ నెల 28 నుంచి నిరుపేద కూలీలకు రూ.12 వేలు పథకం ప్రారంభం
- ప్రజాప్రభుత్వం వచ్చిన ఏడాదిలో రైతుల కోసం రూ.50,953 కోట్లు ఖర్చుపెట్టాం
- సన్న వడ్లకు బోనస్‌తో ఏకరానికి రూ.10 నుంచి 15వేలు అదనంగా రైతులకు లబ్ధి
- డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త, డిసెంబర్ 15 : భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఈనెల 28 నుంచి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ఆయన ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబర్ 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు రూ.6 వేలు ఇస్తామన్నారు. వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతు భరోసా డబ్బులను అందజేస్తాం అని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదు , బిఆర్ఎస్ నాయకులకు గాలి మాటలు చెప్పడం ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే తెలుసు అని విమర్శించారు.

2 లో..

## ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ దాడుల.. కలకలం

### ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం





చర్ల : డిసెంబర్ 15, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేందుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడుతున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు.

16 లో..

## ఆదివాసీ సాంప్రదాయ, సంస్కృతులు ఉట్టేపడేలా.. టూరిజం అభివృద్ధి



16 లో..

- ఆదివాసి వంటకాలను రుచిచూసిన జిల్లా కలెక్టర్
- ఆదివాసీలతో కలిసి సాంప్రదాయ నృత్యంలో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

దుమ్ముగూడెం. ప్రభాతవార్త : ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా దుమ్ముగూడెం మండలంలోని బొజ్జికుప్ప పాత నారాయణరావుపేట గ్రామాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు ఆదివారం సాయంత్రం దుమ్ము గూడెం మం డలంలోని మారు మూల గ్రామాలైన బొజ్జికుప్ప నారాయణ రావుపేట గ్రామాలను ఆయన సందర్శించారు ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం అప్పటి వంటకాలు మట్టి ఇల్లు చేపల చెరువులు విల్లంబులు గిరిజన నృత్యాలు తో టూరిస్టులను ఆకర్షించేలా ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని అందుకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని ఆ గ్రామాల ప్రజలకు తెలిపారు.

16 లో..



## సుక్మా జిల్లాలో మావోయిస్టుల లొంగుబాటు

సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ ఛవాన్

## రైతులకు శుభవార్త

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం ,ఆదిలాబాద్ ,వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు చేయనుంది అని తెలిపారు.రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు తలమానికంగా మూసిని అభివృద్ధి చేయడానికి పునర్జీవం కార్యక్రమం చేపట్టాం అని ఆయన పేర్కొన్నారు.అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందించబోతున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక అప్పుల గురించి బిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అప్పుల గురించి అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పామన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న 2014 నాటికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న అప్పులు 72,658 కోట్లు రూపాయలు ఉండగా, 2024 నాటికి 3,89,673 కోట్ల రూపాయలు అప్పులు చేశారని చెప్పారు.కార్పొరేషన్ల పేరిట ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పులు 2014 నాటికి 5,893 కోట్ల రూపాయలు ఉండగా, 2024 నాటికి 95,462 కోట్లు అప్పులు చేశారని అన్నారు.ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా వివిధ కార్పొరేషన్లు నేరుగా చేసిన అప్పులు 2014 నాటికి ఏమీ లేకపోగా, 2024 నాటికి 59,414 కోట్లు రూపాయలు అప్పు చేసినట్లు పేర్కొన్నారు . 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, హాస్పిటల్, ఉద్యోగుల జిపిఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రియంబర్స్మెంట్ తదితర వాటికి అప్పుగా పెట్టినవి 40,154 కోట్ల రూపాయలు అన్నారు.10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7,11,911 కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి సంవత్సరానికి చెల్లించిన అప్పు 6400 కోట్ల రూపాయలు మాత్రమే ఉండగా, 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల అప్పులు మరియు వడ్డీ కట్టడానికి 66,782 కోట్ల రూపాయలు చెల్లించే దుస్థితికి ఈ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ తీసుకువెళ్లింది అని అన్నారు.రాష్ట్రానికి అప్పులు తెచ్చి బిఆర్ఎస్ దోచుకుంటే బిఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అప్పులు చేస్తున్నది , ఎఫ్ ఆర్ బి ఎం నిబంధనలకు లోబడి ఈ ఏడాది ప్రజా ప్రభుత్వం 54,118 కోట్ల రూపాయలు అప్పులు చేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు మరియు వడ్డీలు 66,782 కోట్ల రూపాయలు , చెల్లించామని తెలిపారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై భారం మోపి ఇప్పుడు గాయి గాయి గా హరీష్, కేటీఆర్ అరవడం దేనికని ప్రశ్నించారు.రాష్ట్రంలో పండిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొంటుంది. వారం రోజుల్లో కొనుగోలు చేసిన డబ్బులు చెల్లిస్తున్నాం. సన్నాలకు బోనస్ ఇస్తున్నామన్నారు.1.20 లక్షల కోట్ల రూపాయలతో గొప్పగా అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ నాయకులు గొప్పగా చెప్పుకున్నారు. కాళేశ్వరం తో సంబంధం లేకుండా ఈ ఏడాది వారి ఉత్పత్తి గణనీయంగా ఎందుకు పెరిగిందన్నారు. బిఆర్ఎస్ కట్టామని చెప్పుకుంటున్న కాళేశ్వరం తో సంబంధం లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన ప్రాజెక్టుల నుంచి పారిన నీళ్లతో పండిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు . సన్న వడ్లపై రైతులకు క్వింటాకు ఇస్తున్న 500 బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలను అదనంగా రైతులు లబ్ది పొందుతున్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నది. ఏడాది కాలంలో వ్యవసాయానికి రైతులకు నేరుగా 50,953 రూపాయలను ఖర్చు చేసింది రైతు భరోసా కు 7625 కోట్లు, రైతు రుణమాఫీకి 21 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు 1514 కోట్ల రూపాయలు, ఫర్ డ్రాప్ మోర్ క్రాప్ కొరకు 40 కోట్ల రూపాయలు రైతులకు విత్తనాల సరఫరా నిమిత్తం 36 కోట్ల రూపాయలు, వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీకి 11270 కోట్ల రూపాయలు, వ్యవసాయానికి కావలసిన సాగునీరు పనుల కోసం 9795 కోట్లు, మొత్తం 50, 953 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం కేవలం రైతులకు వ్యవసాయం కోసం ఖర్చు చేసిందన్నారు. పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు

**నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్నం భోజన పథక కార్మికులు ఈనెల 16, 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెలవారీగా బిల్లులు చెల్లించడం లేదని గౌరవ వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని, గ్యాస్ అందజేయాలని, యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. వంటావార్పుకార్యక్రమంలో భోజన పథక కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**మునగాల డిసెంబర్ 15 ప్రభాతవార్త**



అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా వివిధ ఇండ్లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని వాగ్దానం చేసి నేటికీ సంవత్సరకాలం అవుతుందన్నారు. వాగ్దానం అమలు కాలేదని హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు.. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అనేకమంది పేదవాళ్లు నేటికీ పూరి గుడిసెలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు.వారికి తక్షణం ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేస్తానని పేదవారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పేద ప్రజల కోసం సిపిఎం పార్టీ అనునిత్యం పోరా టాలు చేస్తుందని పేదల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న వైస్ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం మిట్టగనుపుల సైదులు ములకలపల్లి సైదులు నాగరాజు పాల్గొన్నారు

# గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వ కృషి

**సుమారు మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**కోదాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామా లలో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్య క్రమాలను నిర్వహించారు.గుడిబండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా 22 లక్షల రూపా యలతో నిర్మించిన నాలుగు దుకాణాలను ప్రారం భించారు. నూతనంగా నిర్మిస్తున్న గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన , గ్రామంలో కాలనీలో రోడ్డు కు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు.కాపుగల్లు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 1000 మెట్రిక్ టన్నుల గోదాం ను ఆమె ప్రారంభించారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.కాపుగల్లు నూతన మండలం కోసం కృషి చేయాలని, కాపుగల్లు గ్రామం సర్వేశ్వరీ పురం గ్రామంలో స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, మృతదేహాలను రోడ్డు ప్రక్కన పూడ్చుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి మాజీ సర్పంచ్ తొండపు సతీష్ తీసుక వెళ్లారు. గతంలో ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీలు నష్టాల్లో ఉండడంతో కోదాడలో కలిపివేసారని, వాటిని తిరిగి ఆయా గ్రామాలకు వేరువేరుగా పిఏసిఎస్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సొసైటి లు భివృద్ధి కి కృషి చేస్తానని, త్వరలోనే సొసైటీలను యధా స్థితిలో కొనసాగేలా చూస్తానని అన్నారు.సీడ్ హబ్ క్యాపిటల్ కోసం కృషి చేస్తాను అన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ 2 లక్షలు ఋణ మాఫీ ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించమని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామాలలో గ్రామ సభల ద్వారా వాటిని అర్హులకు ఇచ్చే విధంగా చూస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మా నించారు. అనంతరం చిమిరియాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వ హించారు. గ్రామంలో సిసి రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్తగూడెం వెళ్లే లింకు రహదారికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావ్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పారా సీతయ్య, వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాం రెడ్డి, అమర నాయిని వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరు సూర్యం, మదన్, జబ్బార్, ప్రసాద్, పూర్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమద్గాయత్రి మహాయజ్ఞం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలంలోని మాండ్ర గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవా లయంలో హనుమద్గాయత్రి హోమాన్ని ఆదివారం గురుస్వామి డా॥ ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మనికంఠా చార్యుల, మాలాధరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. గణపతా పూజ పుణ్యాహవాచనం నవగ్రహ ఆరాధన, మండపం పూజ, శ్రీ ఆంజనేయ స్వామికి సింధూర లేపనం, మరియు పంచామృతాభిషేకములు, సింధూర లేపనం., తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ, శశిధర్ శర్మ, కొత్తపేట నరసింహచార్యులు, మూసోజు నవీన్ శర్మ, విక్రమ్ శర్మ, వెంకటేశ్వర్లు, గురుస్వామి గురిజ లాలు, ప్రసాద్, లోకేష్, కిరణ్, మల్లెబోయిన సత్తయ్య, చేతరాజు సత్తయ్య గురిజ రాము బండ శ్రీకాంత్, దుర్గయ్య, రాములు, జెరిపోతుల రమేష్, మన్నెం వెంకట్ కుమ్మరి కుంట్ల సత్తయ్య,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగించాలి

**మునగాల డిసెంబర్ 15 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ఎడమకాలపై గల లిఫ్ట్ ఎత్తిపోతల పథకాలలో ఎన్నో ఏళ్ళ గా చాలీచాలని వేతనంతో వెట్టి చాకిరీ చేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉదుం కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు గా ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్ లను యధావిధిగా కొనసాగించాలన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని అన్నారు .వారి స్థానంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనని ప్రభుత్వం విరమించు కోవాలని అన్నారు. ఎత్తిపోతల పథకాలను నమ్ముకుని చాలీచాలని వేతనంతో ఎంతోమంది సిబ్బంది పనిచేస్తున్నారని నేడు నూతనంగా ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపడితే గతంలో పనిచేసిన పాత సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపరిస్తుందన్నారు. ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవాలని లేనియెడల తాము పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

## రాజ్యాధికారం లేక వెనకబడ్డ బీసీలు

**నడిగూడెం, డిసెంబర్ 15, ప్రభాతవార్త.**

రాజ్యాధికారం లేకపోవడం వల్లనే బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని బీసీ హక్కుల సాధన సమితి కోదాడ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు మండవ నాగమణి అన్నారు. ఆదివారం ఆమె నడిగూడెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటినుంచి ఓట్లు మనవే సీట్లు మనవే అని గత 75 ఏళ్లుగా బీసీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ వస్తున్నదని గత అసెంబ్లీలో 23 మంది బీసీ ఎమ్మెల్యే ఉంటే ఇప్పుడు 19 మంది మాత్రమే ఉన్నారని ఈ పరిస్థితి ఇంకా దిగజారే ప్రమాదం ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు కూడా ఈ దేశంలో బీసీలను మోసం చేశాయని, విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగాల్లో బీసీలు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని అవన్నీ కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గమని ఎస్సీ మరియు ఎస్టీలకు వారి జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు ఉన్నాయని మరియు 60 గా ఉన్న బీసీలను ఎందుకు గత 77 సంవత్సరాలుగా పాలకులు మోసం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు దేశవ్యాపితంగా కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇప్పించాలి

## - ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గుమ్మడి వినతి



*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు మండలం పరిధిలోని అన్నారుపాడు గ్రామ పోడు సాగుదారులకు సీతారామ ప్రాజెక్టు కాలువలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్‌కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఇల్లెందు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుమ్మడి నరసయ్య సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుమ్మడి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని స్థానికంగా అర్హులైన పేదలందరికీ గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు జూలూరుపాడు మండలంలో ఉన్న ఉప మార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేయాలని వారు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు మండలంలోని లింకు రోడ్లను మరమ్మతులు చేపట్టాలని అన్నారు అన్నారు పాడు పోడు సాగుదారులు లంబాడ గిరిజనులు 17 మంది గత 18 సంవత్సరాల నుండి సదును చేసుకొని సాగుకు తీసుకొచ్చిన వారు అనుభవించే సమయంలో సీతారాం ప్రాజెక్టు మంజూరై కాలువ పనులలో వారి భూములు కోల్పోయారని వారు చేసిన కష్టం వృధా అయిందని గత ప్రభుత్వం పోడు రైతులను గుర్తించి పట్టాలు ఇవ్వాలని తీసుకున్న కార్యక్రమంలో ఈ రైతులకు వారి భూములు కాలువలో పోయినందున వారికి పట్టా హక్కు కూడా రాలేదని కాబట్టి వారి భూములకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని వారు ఎమ్మెల్యే గారికి దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందాజిల్లా నాయకులు బానోతు ధర్మ ఎదులాపురం గోపాలరావు మం డల నాయకులు జవహర్లాల్ లోక్య రైతులు బోడకా సక్రు బాలు బద్రు సరోజిని రమణి వీరు రమేష్ వీరస్వామి చిన్న స్వప్న తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి బోనస్ పొందాలి

## - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వారైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని కారెగట్టు లో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల సందర్శించారు. సొసైటీ కొనుగోలు కేంద్రం ఇంఛార్జిని కొనుగోలు ప్రక్రియ విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కొత్వాల మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రైతుల కోసం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, రైతు బోనస్, రైతులకు ఇన్సూరెన్స్ పథకం వంటి పథకాలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వా లఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామమైన కారెగట్టులో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పర్యటించి, అక్కడి మహిళలతో, ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉండ్రాతి రవి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు యాకిరెడ్డి,వై. వెంకటేశ్వర్లు, కొదుమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్2 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మొదలైన గ్రూప్2 పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాట్లను చేయడం



జరిగిందని తెలిపారు.కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల మరియు పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రాలను సందర్శించి అక్కడ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మానవత్వానికి చాటుకున్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

బిజెపి మాజీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని తన వాహనంలో ఇల్లందు ఏరియా ఆస్పత్రికి తరలించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని 13 నెంబర్ బస్తికి చెందిన వ్యక్తి కోయగూడెం ఓసి లో కాంట్రాక్ట్ లేబర్ పని చేసుకుని వాహనంపై ఇల్లందుకు వస్తూ ఉండగా మార్గమధ్యలో బొజ్జలగూడెం సమ్మక్క గద్దల వద్ద ఆకస్మాత్తుగా కోతి అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది గుంపుగా జనాలను చూసి ఇల్లందు మీదిగా పాల్వంచ వెళుతున్న మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చూసి తన కారు ఆపి దయతో ఉన్న వ్యక్తిని కారులో ఎక్కించుకొని ఇల్లందు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు ఆస్పత్రి డాక్టర్ వ్యక్తిని పరిశీలించి చనిపోయారు అనేసరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చాలా బాధపడ్డారు 108 కి ప్రమాదం జరిగిన ప్లేస్ నుంచి చాలామంది ఫోన్ చేసిన వాహనాలు అందుబాటులో లేవని చెప్పడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాకా రమేష్ . దినేష్ తదితరులు ఉన్నారు

# అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనది



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనదని, కఠినమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి నాగారం గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్, గురుస్వామి చౌగాని పాపారావుతో పాటు 35 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళ్లారు. శబరిమలై వెళ్తున్న స్వాములను కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెల్లవారుఝామునే లేచి, నియమనిష్టలతో పూజలు చేసే అయ్యప్ప మలాదారుల జీవితం ధన్యమన్నారు. వారికి అయ్యప్పస్వామి సాక్షాత్కారం లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోటి, జర్పుల లింగయ్య, నాగారం మాజీ సర్పంచ్ బానోత్ రాజా, మాజీ ఉప సర్పంచ్ చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన డైట్ మెనూ ప్రారంభోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సంక్షేమ హాస్టల్లలో న్యూ డైట్ మెనూని ప్రారంభిస్తున్న సందర్భంగా శనివారం రోజున లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నూతన డైట్ మెనూ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డేవిడ్ రాజ్ చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగింది. అనంతరం పేరెంట్స్ తో కలసి హాస్టల్ లోని దార్మిటరీ స్టోర్ రూమ్ పరిశీలించి తల్లిదండ్రులకు నూతన మెనూ



పైన అవగాహన కల్పించి టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు , విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదవగలుగుతారని మంచి పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో మరింత మెరుగైన నూతన డైట్ మెనూ ని ప్రారంభించడం జరిగింది, తల్లిదండ్రులుగా తమ పిల్లలకు తమ వంతు సహకారాన్ని, ప్రోత్సాహన్ని అందించాలని విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలను సాధించాలని మేమంతా మీ వెంటే ఉన్నామని మంచి భవిష్యత్తుని పొందాలని కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు అనంతరం ఈ సమావేశంలో విశిష్ట అతిథి లక్ష్మీదేవి పల్లి మండలం మండల విద్యాధికారి శ్రీ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమ సమాజ స్థాపన కోసం ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ఉద్బోధించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రమేష్, పాఠశాల డిప్యూటీ వార్డెన్ ప్ర కిషన్, ఉపాధ్యాయులు సిహెచ్ అచ్చయ్య నరసయ్య, జి రవి, ఏ కృష్ణ, ఆర్ కేదారేశ్వర రావు, నరసింహా రావు, జి హరి, పూర్ణచంద్రరావు, బొల్లి సూర్యనారాయణ, విజయశాంతి, అలివేలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నిత్యాన్న దానానికి విరాళం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు కు చెందిన ఎనమర్తి రామకృష్ణ రూ. 1,20,000 విరాళం సమర్పించారు. ఆదివారం శ్రీ స్వామివారి దర్శనార్థం భద్రాచలం విచ్చేసిన ఆయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ధాతకు దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మీ తాయరా అమ్మవారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం గావించారు.

## ఐఈడి పేలి జవాన్ కు గాయాలు

చర్ల,ప్రభాతవార్త డిసెంబర్15:

ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో బీఎస్ఎఫ్ జవాన్ గాయాలయ్యాయి. మావోయిస్టుల అమర్చిన ఐఈడి ని వెలికితీసే క్రమంలో ప్రమాధవశాత్తు పేలి గాయలయ్యాయి.కొయిలి బేరా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏరియా డామినేషన్ కు వెళ్లిన బలగాలు ఐఈడీ గుర్తించారు వెలికితీసే క్రమంలో ఈ ప్రమాధం జరిగింది. గాయపడిన సైనికుడిని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యకోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు. అతని చేతికి మరియు ముఖంపై గాయాలు ఉన్నాయని, ప్రస్తుతం అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

దుమ్ముగూడెం .ప్రభాత వార్త



దుమ్ము గూడెం మండలంలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం శంకుస్థాపన చేశారు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 18 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు సుమారు 86 లక్షల రూపాయల నిధులతో నిర్మించే రహదారి పనులకు ఆయన చిన్న బండి రేవు గ్రామంలో శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం సిఐ బొడ్డు అశోక్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు శివాజీ పిలక వెంకటరమణారెడ్డి భీమరాజు కోడి చంటిబాబు వెంకటేష్ నరేంద్ర శివ రంజిత్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎల్ నుంచి విడుదలవుతున్న విష వాయువును అరికట్టాలి

**భద్రాచలం క్రైమ్ ప్రభాత వార్త :** బూర్గంపాడు మండలం సమర్పాకుల గల ఐటీసీ పీఎస్పీడీ పేపర్ బోర్డు నుంచి విడుదలవుతున్న విష వాయువును అరికట్టాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకురాలు కేచ్చేల కల్పన ఆదివారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. జేపీసీ ప్రాంతంలో అభివృద్ధి పేరిట గత 50 సంవత్సరాలు క్రితం ఐటీసీపీఎస్పీడీ ఏర్పడిందని, అప్పటినుంచి విషవాయువును వెదజిమ్ముతూ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తుందని, వ్యర్థాలను గోదావరి నదిలో కలిపి నీటి కాలుష్యం చేస్తుందని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు దృష్టి సారించి కాలుష్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## హక్కులను తెలియజేయడమే మానవ హక్కుల కమిషన్ లక్ష్యం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ భవన్ నందు మహిళ, మానవ హక్కుల మహిళా మరియు శిశు సంరక్షణ సమితి సమావేశం సంఘ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జయబాబు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి జాతీయ చైర్మన్ ఏ.శ్రీనివాస్, రీజనల్ అధ్యక్షుడు పి దుబాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డిసెంబర్ 10, 1948న మానవ హక్కుల కమిషన్ ఏర్పడిందని తెలియజేశారు. ప్రతి మానవుడు స్వేచ్ఛగా జీవించాలని ప్రొటెక్షన్ కౌన్సిల్ సామాన్యుడికి అండగా ఉంటూ వారి హక్కులను వారికి తెలియజేయడమే మానవ హక్కుల కమిషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇది ప్రభుత్వ అధికారులకు సామాన్యుడికి మధ్య వారదిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మానవ హక్కుల కమిషన్ నిబంధనలు గురవుతున్నాయని, ప్రతి ఒక్కరికి నాన్న ఒకరు కమిషన్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం అన్నదానం

చర్ల, డిసెంబర్ 15, ప్రభాతవార్త :



మీకోసం మేమున్నాం కమిటీ అధ్వర్యంలో వారం వారం నిర్వహిస్తున్న అన్నదానం నేటికి 159 వ వారాలకు చేరింది.ఆదివారం కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు శ్రీమతి నీలి ప్రమీళ 50 వ జయంతి సందర్భంగా వారి భర్త శ్రీ బూర్ల రాజేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా మీకోసం మీమున్నాం కమిటీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ గత 159 వారాలుగా జరుపుతున్న ఈ మహాయజ్ఞం కు ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శెట్టి సాంభ శివరావు శిరిపురపు శివ పాశికంటి సంతోష్ దొడ్డి రమణారావు ఉమ్మలేటి మల్లికార్జునరావు సొల్లంగి నాగేశ్వరరావు వున్నం రామకృష్ణ దొడ్డ ప్రభుదాస్ దొడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటుపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కరెంటుపై కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని వ్యవసాయానికి మరియు గృహ అవసరాలకు లో వోల్టేజ్ సమస్య రాకుండా పెరుగుతున్న కరెంటు డిమాండ్‌కు అనుగుణంగా మూడు సబ్ స్టేషన్లు 33/11కెవిలను గతంలో మంజూరు చేయించడం జరిగిందన్నారు.నర్సంపేట మున్సిపాలిటీలోని ద్వారకపేట,నర్సంపేట రూరల్ మండలంలో గురిజాల,నల్లబెల్లి మండలంలోని కొండాపూర్ ప్రాంతాలలో సబ్ స్టేషన్‌లో మంజూరు చేయించడం జరిగిందన్నారు.సబ్ స్టేషన్ల నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సంపూర్ణంగా తీసుకురావడం జరిగింది.గత సంవత్సర కాలంగా నిర్మాణ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు.దీంతో రైతులు రెండో పంట వేసుకున్న వారికి కరెంటు సమస్యలో వోల్టేజ్ సమస్య ఎదురవుతూ పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది కావున తక్షణమే సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రైతులు సమస్యను దృష్టిలో ఉంచుకొని కరెంటు అధికారులు మరియు గెలిచిన ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.

## నల్లబెల్లి ఎస్ఐగా గోవర్ధన్

నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త




నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా వి. గోవర్ధన్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు అపరచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీస్ వారికి సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా 100కు సమాచారం అందించి పోలీస్‌శాఖ సహాయ సహకారాలు పొందడంతో పాటు రక్షణ పొందాలని ఆయన కోరారు.

## అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### -సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) డిమాండ్

నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిరుపేదలందరికీ మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అద్దూరి రాజు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొదట్లోనే నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు నిజాయితీగా పని చేయాలని కోరారు.గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించినప్పటికీ నిరుపేదలకు మొండి చెయ్యి చూపారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేదల సమస్యలు తీరుతాయని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలని ఈ సందర్భంగా రాజు కోరారు.రాష్ట్రంలో ఉన్న ప్రజల కార్మికులు కర్షకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, బానోతు బుచ్చన్న, జవహర్లాల్, కుసుమ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన ప్రజాసంఘాలు

నల్లబెల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



నల్లబెల్లి ఎస్ఐగా వి.గోవర్ధన్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టడంతో ప్రజా సంఘాల నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకా ంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు బొట్ల నరేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడాలని నూతన ఎస్ఐని ఆయన కోరారు. వీరి వెంట బొమ్మకంటి అనిల్, ఆగబోయిన రవి, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి దేశంలోనే అత్యుత్తమ కంపెనీగా

# ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు

**- ఈ నెల 20న విశాఖపట్నంలో ప్రదానం చేయనున్న నిర్వాహకులు**

**- హర్షం వ్యక్తం చేసిన సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్**

*కొత్తగూడెం, - ప్రభాతవార్త:* పర్యావరణహిత సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. భారత దేశం, దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా



ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది "ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్" కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఈ నెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. పర్యావరణ హిత మైనింగ్ కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్ ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండ సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయవంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థ ను ఈ రంగాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు.

**- సింగరేణి పర్యావరణహిత చర్యలకు గుర్తింపు: సీఎండీ శ్రీ ఎన్. బలరామ్**

ఎనర్షియా వారు ప్రకటించిన ఈ జాతీయ స్థాయి అవార్డు సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ తన హర్షం ప్రకటించారు.

# ఒకే ఒక్కడు... 18,500 మొక్కలు

**- పర్యావరణ యజ్ఞానికి బలరాముడి చిరుచేయూత**

**- సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 209 మొక్కలు నాటిన సీఎండీ**

*కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:* తెలంగాణ ట్రీ మ్యాన్ అవార్డు గ్రహీత, సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఆదివారం నాడు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో స్వయంగా పార పట్టుకుని 209 మొక్కలను నాటి పర్యావరణ స్ఫూర్తిని చాటారు. దీనితో ఆయన రికార్డు స్థాయిలో 18, 500 మొక్కలు నాటడం పూర్తి చేశారు. దేశంలో ఈ విధంగా ఒక అత్యున్నత అధికారిగా ఉంటూ వేలాది మొక్కలు నాటిన ఘనత శ్రీ ఎన్.బలరామ్ కే దక్కుతుంది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీస్తున్న క్రమంలో వరదలు, కరవు లాంటి ప్రకృతి విపత్తులు తరచూ సంభవిస్తున్నాయని,ఇకనైనా మానవాళి మేల్కొని మొక్కలు నాటుతూ భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా



ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా ఇప్పటివరకు ఆరు జిల్లాలలో 40 చోట్ల పైగా మొక్కలను పెద్ద సంఖ్యలో నాటానని ఇందులో 35కు పైగా మినీ ఫారెస్టులుగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, ముఖ్యంగా నాటిన మొక్కల్లో 90 శాతంపైగా వృక్షాలుగా మారడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని సూచించారు. శ్రీ ఎన్ బలరామ్ ఐదేళ్ల క్రితం ఈ మొక్కలు నాటే మహా యజ్ఞానికి స్వీకారం చుట్టారు. 2019 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కల్ని కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలోనాటడంతో ఈ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుండి ఆయన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రతి ఏడాది మొక్కలు నాటుతూ వస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన 18 291మొక్కలు నాటారు. ఆదివారం ఆయన సింగరేణి థర్మాలు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి ఖాళీప్రదేశంలో మరో 209 మొక్కలు నాటి 18,500 మైలురాయిని చేరుకున్నారు. తాను నాటిన మొక్కల ప్రదేశాలు అన్నిటికీ ఆయన జియో టాగింగ్ చేశారు. నిత్యం ఆ మొక్కలు ఎలా పెరుగుతున్నాయి అనేది తన కార్యాలయంలో జియో టాగింగ్ ద్వారా పరిశీలిస్తుంటారు. నేడు ప్రపంచానికి యుద్దాల కన్నా పర్యావరణ విధ్వంసం వల్లనే ప్రమాదం ఎక్కువగా ఉందని, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం పై శ్రద్ధ వహించాలని భూమాతను రక్షించుకోవడానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంస్థ సంపూర్ణ సహకారం

*కొత్తగూడెం, ప్రభాతవార్త:* భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంస్థ సంపూర్ణ సహకారం అందిస్తుంది డైరక్టర్ (పి పి) పా జి.వేంకటేశ్వర రెడ్డి అన్నారు. పదవీ వీరమణ వృత్తి కె కానీభారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యత్వానికి కాదు అని "అలయ్ భాలయ్" సందర్భంగా సింగరేణి రిటైర్డ్ అధికారులు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి విభాగంలో పనిచేసి



పదవీ విరమణ చేసిన అధికారులు , ఉద్యోగులు అందరూ కలిసి ఆదివారమున కొత్తగూడెం లోని



సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్ (పి పి) పా జి.వేంకటే శ్వర రెడ్డి , సంస్థ రిటైర్డ్ డైరక్టర్(ఆపరేషన్స్) జే.వి.దత్తాత్రేయులు, పదవీ విరమణ పొందిన పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్, మాజీ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి డైరక్టర్ (పి పి) పా జి.వేంక టేశ్వర రెడ్డి గారు ముందుగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేసి అనంత ంరం బేడెన్ పవల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలయ్ బలాయ్ కార్యక్రమం ఏర్పాటు చేసి గత 20ఏళ్ల



నుంచి రిటైర్డ్ అయిన వారందరూ చాలా ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకోవటం చాలా సంతోషం అని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లు కే.బసవయ్య, ఏ.ఆనంద రావు, చంద్ర మౌళి, పురుషోత్తమ్, డిజిఎం (పర్సనల్) జి.రాజేం ద్ర ప్రసాద్, డివై.పిఎం అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, డివై.పిఎం బి. గట్టు స్వామి, సీనియర్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రతినిధులు పచ్చ రామకృష్ణా రావు, దేవేందర్, రాజారావు, భీమ య్య. గాజుల శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం, హేమా వతి, లక్ష్మీనారాయణ, రాజేశ్వరరావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:* స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు ఈ కార్యక్రమంలో లేళ్ళ వెంకట్ రెడ్డి కంచర్ల రామారావు పెండ్యాల నగేష్ పెండ్యాల నరసింహారావు వెంకటేశ్వర్లు గణేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు: పెండ్యాల

*జూలూరుపాడు, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరు కోటేశ్వరరావు లు అన్నారు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పెండ్యాల విజయ భాస్కర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆణిముత్యం మహాత్మా గాంధీ బోధించిన సత్య ము అహింసా హరిజోనోద్ధారణ అనే ఆశయాల కొరకు జీవితాంతం శ్రీరాములు కృషి చేశారన్నారు ఆంధ్ర ఉద్యమం కోసం ఆయన చేసిన త్యాగానికి అమరజీవి అనే పేరు బిరుదు లభించిందన్నారు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని సత్యాగ్రహాలు క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించి గాంధీ జి చే ప్రశంసలు పొందారన్నారు భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు ప్రాంతీయ భాషల వ్యాప్తికి 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తాను బలిదానం చేసుకున్నాడని పేర్కొన్నారు గాంధీజీ చెప్పిన నిర్మాణ కార్యక్రమాలు తెలుగు నాట సక్రమంగా సాగాలంటే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని ఏకంగా పోరాడి అసువులు బాసిన అనంతరం లక్ష్యాన్ని సాధించిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు

## నాగభూషణం మృతి పట్ల కొత్వాల సంతాపం

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేటచెర్వు గ్రామస్థులు, రైతు ఎల్లంకి నాగభూషణం మృతి పట్ల రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆదివారం పేటచెర్వులోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతికకాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం కుమారుడు అన్వేష్, సొసైటీ డైరెక్టర్ జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అజిత్, నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైన్ వాటర్ ప్రాజెక్ట్ మరియు స్టూడియో పంచతంత్ర బృందాల విస్తృత పర్యటన

### - జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చొరవ




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చొరవతో రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం మరియు స్టూడియో పంచతంత్ర బృందం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా బృందాలు ముందుగా కిన్నెరసాని అభయారణ్యం ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సభ్యులకు కిన్నెరసాని లో ప్రత్యేకతల గురించి పర్యాటక రంగం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు మరియు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ లో బోటు లో ప్రయాణించి ఆనంద ద్వీపంను సందర్శించారు. డ్రోన్ కెమెరా ద్వారా కిన్నెరసాని అభయారణ్యం అందాలను బృంద సభ్యులు వీక్షించారు. జింకల పార్కు, ప్రాజెక్ట్, బాతుల పార్క్ ను పరిశీలించారు.అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ కేటీపీఎస్ కుడి కాలువలో పుట్టి ప్రయాణం ను ప్రారంభించారు.అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి గోదావరి ఘాట్ ను సందర్శించారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్నటువంటి గిరిజన మ్యూజియం ను సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలు, గిరిజనులు ఉపయోగించే వస్తువులు మరియు గిరిజనుల ప్రత్యేక వంటకాల గురించి బృందాలకు కలెక్టర్ వివరించారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల రామాలయం మరియు నార చీరల ప్రాంతం సందర్శించి అక్కడి స్థల పురాణం మరియు ప్రత్యేకతలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుజ్జిగుప్ప నారాయణరావుపేట గ్రామంలో బృంద సభ్యులు పర్యటించారు. అక్కడ



పాతకాలం ఇళ్లను పరిశీలించి,కోయ భాష, గిరిజన సాంస్క ృతి, కొమ్ము డాన్స్ మరియు వెదురుతో చేసిన కళాకృతుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నారాయణరావుపేటలో పర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా పర్యాటకులు గిరిజన సాంస్క ృతి సాంప్రదాయాలు తెలుసుకునేందుకు వీలుగా పర్యాటకులు బస చేయడానికి వెదురుతో నిర్మిస్తున్నటువంటి ఇళ్లను మరియు కోయ సంస్క ృతి సాంప్రదాయాలు తెలియపరిచేలా చేపడుతున్న నిర్మాణాల గురించి బృంద సభ్యులకు అధికారులు వివరించారు. స్థానిక గిరిజనులతో ముచ్చటించి పర్యాటకరంగా తమ గ్రామం ఎలా అభివృద్ధి చేసుకోవాలో పలు సూచనలు చేశారు.

## నాగభూషణం మృతికి సంతాపం

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణం, పేట చెరువు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ రైతు సంఘం (ఏఐకేఎస్) అధ్యక్షులు కామ్రేడ్ వెల్లంకి నాగభూషణం అనారోగ్యంతో వారి స్వహగ్రహంలో మృతి చెందారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు కా.ముత్యాల విశ్వనాథం, కా.చంద్రగిరి శ్రీనివాసరావు, కా.సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కా. వి.పూర్ణచందర్ రావు తదితరులు మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.

## విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి




**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని,అలా కాకుండా సాంస్క ృతిక పోటీల్లో,క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్లో కొత్తగూడెం ఫిల్మ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ప్రభు రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సూపర్ డాన్స్ 9 సిరీస్ పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన మనోజ్ఞ,తనుశ్రీ,సహస్ర లకు బహుమతులను అందించారు.సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ నుండి 9వ సిరీస్ వరకు సహకారాన్ని అందిస్తున్న సీతల్ ఈవెంట్స్ పడాల భవాని ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు.న్యాయనిర్ణేతలుగా భూపాలపల్లి రమేష్ మాస్టర్, ఇల్లందు వెంకట్ మాస్టర్, సత్తుపల్లి మోనిక మాస్టర్ లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఎస్. కే . మహబూబ్ అలీ,చెరల వీరభద్రమ్,కొంచర్ల జోసెఫ్,పుష్కల్,కమల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

రామవరం మహిమ ప్రతిష్ట మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ బిన్ను ఆధ్వర్యంలో చిన్న




పిల్లలు యేసు జననానికి సంబంధించి నాటిక ప్రదర్శన చేశారు కేక్ కత్తిరించి క్రైస్తవ సోదరులకు పంపిణీ చేసి ముందస్తు క్రైస్త వ శుభాకాంక్షలు తెలిపారు

## జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో ఈ ఎంపికలు జరిగాయి. 30 నుంచి 80 సంవత్సరాలు లోపు ఉన్న మిఒత్తం 135 మంది పాల్గొన్నారు. 40 మంది వరకు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఇందుకు గాను జనవరి 4,5 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి గచ్చిబౌలి స్టేడియం హౌదరాబాద్‌లో జరుగుతాయని జిల్లా అధ్యక్షుడు మంజిలాల్, సెక్రటరీ నాగలక్ష్మీలు తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## సంత మార్కెట్లో అగ్ని ప్రమాదం

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సంత మార్కెట్లో ఉన్న రోజువారి కూరగాయల మార్కెట్లోని హాల్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందు కున్న ఫైర్ సిబ్బంది హుటాహుట్టిన సంఘటనా స్థలానికి చేరుకొని గంట పాటు శ్రమించి మంటలను ఆర్పేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్నిప్రమాదం ఏర్పడిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. రెండు కంప్యూటర్లు, ఇన్వర్టర్, ఒక ఏసీతో పాటు, బీరువాలు, ఫర్నిచర్ దగ్ధమయ్యాయి.

## ప్రశాంతంగా గ్రూప్2 పరీక్షలు

### - పరీక్షా కేంద్రాన్ని తనికీ చేసిన కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**

గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో ఆదివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేసి ఏర్పాట్లపై ఆరా తీశారు. అభ్యర్థులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఉదయం జరిగిన పేపర్1 పరీక్షకు మొత్తం 13,466 మంది హాజరు కావాల్సి ఉండగా 6324 మంది హాజరయ్యారు. 7142 మంది గైర్హాజరయ్యారు. మద్యాహ్నం జరిగిన పేపర్2 పరీక్షకు మొత్తం 6248 మంది హాజరుకాగా 7218 మంది గైర్హాజరయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పాత పాల్వంచ ముగిసిన యూత్ ప్రీమియర్ లీగ్

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:**



పాత పాల్వంచలో యూత్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు ముగిశాయి. యూత్ ప్రీమియర్ లీగ్ విజేతలకు నిలిచిన జట్టు హరి డై హడ్ ఫాన్స్ రూ. 20,000తో పాటు ట్రోఫీని పాల్వంచ టౌన్ ఎస్ఐ కే సుమన్ అందించారు. అదే విధంగా రన్నర్స్ నిలిచినా జట్టు సత్యం ఎస్టేట్స్ 10,000 ట్రోఫీ ని అందించిన ముక్తవి ఫౌండేషన్ చైర్మన్ ముక్తేవి గిరీష్, కొత్వాల సత్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యం గారు, ముక్తేవి గిరీష్, సయ్యద్ యాకూబ్, గండు భరత్ గౌడ్, గంగుల త్రిదేవ్, భారగాడి సన్నీ పాల్గొన్నారు

# పోడు భూములకు విద్యుత్ సౌకర్యంకు అనుమతివ్వాలి

**సోలార్ విద్యుత్తుకు విది విధానాలు ప్రకటించాలి.**

**భట్టి కి వ్యవసాయ కార్మిక సంఘం వినతి.**

*మధిర, డిసెంబర్, 15 (ప్రభాతవార్త)*

పోడు భూములకు విద్యుత్ సౌకర్యంకు అనుమతి ఇవ్వాలని, సోలార్ విద్యుత్తుకు విది విధానాలు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆదివారం మధిరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్కని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావులతో పాటు పలువురు



నాయకులు డిప్యూటీ సీఎం కలిసి పోడు సాగు చేసుకుంటున్న రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పోడు భూముల్లో సోలార్ విద్యుత్తు సరఫరాకు అవకాశం కల్పిస్తామన హామీని సంఘం తరపున స్వాగతిస్తున్నామన్నారు ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వట్లేదని ఆంక్షలతో అర్హులైన పోడు సాగుదారులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకపోవడం వలన రైతులు పంటల సాగుకు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. ఈ అంశాలను పరిశీలించాలని ఆ వినతిలో కోరినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి పోడు సాగు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతాపనేని వెంకటేశ్వర్లు ,సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలపోలు రాధాకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రూ.19 కోట్లతో రోడ్డు పనులకు భూమి పూజ

**ఆత్కూరు వరకు విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం ఆదేశం**



*మధిర డిసెంబర్ 15 (ప్రభాతవా ర్త*

మధిర పట్టణంలో రూ. 19 కోట్ల అంచనా నిధులతో కొత్తగా నిర్మాణం చేయనున్న రోడ్డు విస్తరణ డ్రైనేజీ నిర్మాణం ఫుట్ పాత్ ల నిర్మాణపు పనులకు మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించారు. పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను ఈ నిధులతో చేపట్టనున్నారు. కాగా ప్రస్తుత ప్రతిపాదిత పనులను ఆత్కూరు రింగ్ రోడ్డు వరకు కొనసాగించాలని ఇందుకు అవసరమైన నిధుల అంచనాను రూపొందించి తనకు అందజేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. వాసిరెడ్డి రామనాథం, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కమిషనర్ సంపత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి సుధాకర్, కౌన్సిలర్లు మల్లాది వాసు మునుగోటి వెంకటేశ్వర్లు, మాధురి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు, పాటిబండ్ల సత్యం బాబు, దారా బాలరాజు లతోపాటు ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

*కామేపల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం కొత్తలింగాల అద్భుత బాలయేసు దేవాలయంలో సోమవారం నిర్వహించనున్న 14వ,వార్షికోత్స వ వేడుకలకు ఆదివారమే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.మహోత్స వ వేడుకల్లో విచారణ గురువులు పాల్గొని వేడుకల విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య వరుస్తారని కొత్త లింగాల విచారణ గురువులు రెవ.ఫా.పి.ఎస్.మారియో తెలిపారు.క్రైస్తవ సోదరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్స వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేశం పార్టీకి సభ్యత్వ నమోదుతో పూర్వ వైభవం



*కామేపల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త :*

ప్రతిష్టాత్మాతకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆ పార్టీ జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ అన్నారు.కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం నింపిన ఘనత టిడిపిదే అన్నారు.పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేసి పార్టీని ఇంటింటా,గడపగడపకుతీసుకవెళ్లాలని కోరారు.ప్రజలందరూ పార్టీ వైపు చూస్తున్నారని, ప్రజల నుంచి క్రమశిక్షణ కలిగిన నాయకులను తయారు చేసుకుని అగ్రభాగాన పార్టీని నిలుపుటకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యకర్తలను ఆదుకునేందుకే పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి రూ.5లక్షలు ప్రమాద భీమాను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమలో నాయకులు పుచ్చకాయల రామకృష్ణ, ఏపూరి వసంతరావు, కిన్నెర రమేష్, సంఘం వెంకన్న, నూతలపాటి నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి శ్రీను, కొండపాల శ్రీను పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు



*కామేపల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త:*

జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య మేనల్లుడు, యాదవ మహాసభ నాయకులు సత్తి వెంకన్న, ఉపేంద్రమ్మల కూతురు బార్గవి, స్వాతిల వివాహం వైభవంగా ఆదివారం నిర్వహించారు.ఈ వివాహంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్యలు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జిల్లా యాదవ ప్రముఖులంతా ఒకచోట కూడి ఇటీవల జరిగిన యాదవ వన సమారాధన ఖమ్మం జిల్లాలో గతంలో యాదవ కురుమల హక్కుల సాధన కొరకు జరిగిన భారీ ధర్నా,రాస్తారోకోలతో కలెక్టరేట్ ముట్టడి గురించి విపులంగా చర్చించుకుని రాబోయే ఒకటి,రెండు నెలల్లోనే అలాంట మరిన్ని కార్యక్ర మాలు చేపట్టు టకు సిద్ధం కావలసిందిగా నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో చింతలచెరువు వెంకటేశ్వర్రావు, వెంకటనర్సయ్య, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, కన్నబోయిన రవి, రమేష్, సత్తి వలరాజు, మల్లేశం, చేతల తిరుపతిరావు, యరగొర రామకృష్ణ, పల్లెబోయిన శ్రీను పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు టీషర్ట్లు, షార్ట్ల పంపిణీ



*ఎర్రుపాలెం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలకు ఎర్రుపాలెం మండలం నుంచి జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సీనియర్ నాయకుడు యరమల పూర్ణచంద్రారెడ్డి టీషర్ట్, షార్ట్లను ఆదివారం అందజేశారు. స్థానిక హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో 65మంది క్రీడాకారులకు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్.జానీబాషా, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, షేక్.ఇస్మాయిల్, దేవరకొండ రాజీవ్‌గాంధీ, దేవరకొండ కొండ, మెట్టు కృష్ణ, మారాబత్తుల జమలయ్య, సాంబశివారెడ్డి, గూడూరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి




*ఎర్రుపాలెం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త:*

ఎర్రుపాలెం మండల వాసవీ క్లబ్, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గాంధీసెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్కీడిప్ నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య పేద మహిళ బానాల కృష్ణకుమారికి అధ్యక్షుడు దూపకుంట్ల వెంకట అప్పారావు చేతులమీదుగా కుట్టుమిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు పరమేశ్వరరావు, దూపకుంట్ల పుల్లారావు, ప్రసాద్, మురళీ, నర్సింహారావు, ఎం.సుబ్బారావు, నజీర్, బొండాయి పాల్గొన్నారు.

## పటేల్ విగ్రహానికి భాజ పా నివాళులు

*ఇల్లందు అర్బన్, (ప్రభాతవార్త:*

ఇల్లందు పటేల్ చౌక్ లో గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని తిరిగి స్థానికుల విజ్ఞప్తి మేరకు వార్డు కౌన్సిలర్ పోబోలు కిరణ్ గారి కృషితో ఏర్పాటు చేశారని భాజాపా నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, మావునూరి మాధవ్,శాసనాల రామయ్య,దోమల మహేశ్వర్, రేవల్ల నాగరాజు,సుచిత్ర పాసి,సునీత, మండవరాజు శ్రీనివాస్,నరసింహ రెడ్డి,మరియు స్థానిక వ్యాపార వేత్తలు జుగల్ కిషోర్ లాహోటీ,దీపక్ లహోటి,బాలకృష్ణ ఖండేల్ వాల్,సతీష్ ఖండేల్ వాల్, జె.వి.ఆర్, అఫ్జల్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# భూమి బాగుంటేనే ఆరోగ్యకరమైన ఉత్పత్తులు

### రసాయనాల వాడకంతో ప్రమాదంలో భవిష్యత్తు తరం

### సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

### ప్రకృతి వ్యవసాయ రైతు విజయ్ రామ్

ఖమ్మం అర్బన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

భూమి ఆరోగ్యకరంగా ఉంటేనే భూమి నుంచి వచ్చే ఉత్పత్తులు వినియోగించిన మనుషులు ఆరోగ్యకరంగా ఉంటారని ప్రముఖ ప్రకృతి సేద్య నిపుణులు విజయ్‌రామ్ తెలిపారు. భూమికి రసాయనాలు ఇచ్చి విషతుల్యం చేయవద్దని ఆయన రైతులకు సూచించారు. ప్రకృతి సేద్యంపై రైతుల అవగాహన సదస్సు ఆదివారం ఖమ్మంలోని ఈఆర్ఆర్ రిసార్ట్స్ లో జరిగింది. రైతుబంధు సమితి రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో విజయ్ రామ్ మాట్లాడుతూ భూమికి విష రసాయనాలు ఇచ్చి సమస్త జీవరాసుల జీవన విధానాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. అనవసరమైన రసాయనాలను ఎక్కువగా వాడుతున్నారని దీని వల్ల పెరిగే దిగుబడి కన్న ఆరోగ్యం ఎక్కువగా దెబ్బతింటుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని విజయ్‌రామ్ కోరారు. 2025 ఫిబ్రవరి 15 నుంచి 24 వరకు హైదరాబాద్లో 10 వేల మంది యువ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సుప్రసిద్ధ ప్రకృతి వ్యవసాయ నిపుణులు సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయానికి డిమాండ్ పెరుగుతుందని సేంద్రియ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారని విజయ్‌రామ్ తెలిపారు. సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మనిషి ఆయువును పెంచడంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. సేంద్రియ సాగులో ఐదు అంచెల పద్ధతిపై విజయ్ రామ్ రైతులకు అవగాహన కల్పించారు. రాత్రిభవళ్లు కష్టపడి ఉత్పత్తిని పెంచడం కంటే ఆరోగ్యకరమైన ఉత్పత్తులను సాధించినప్పుడు తృప్తి కలుగుతుందన్నారు. సేంద్రియ వ్యవసాయ రైతు, శాస్త్రవేత్త చల్లా నాగేశ్వరరావు ఈ సదస్సులో మాట్లాడుతూ సేంద్రియ పద్ధతి ద్వారా వచ్చిన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తిని సాధించడానికి వీలు పడుతుందన్నారు. ప్రముఖ అభ్యుదయ రైతు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ రైతులు తొలుత తమ అవసరాలకు సరిపడ రసాయనాలు లేని ధాన్యం, ఆకుకూరలు, కాయ కూరలను పండించడానికి అలవాటు పడి తద్వారా ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రసాయనాల కారణంగా ఆహార పదార్థాలు విషతుల్యం అవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా రైతు సంఘం నాయకులు మాదినేని లక్ష్మి, నరేంద్ర స్వరూప్, కుతుంబాక మాధవి, వెంకట్రామిరెడ్డి, రాజాప్రతాప్, రామారావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎ. రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సేంద్రియ పద్ధతుల్లో రైతులు పండించిన పంటలకు సంబంధించిన ప్రదర్శన పలువురు రైతులను ఆకట్టుకుంది.



## ఖమ్మం కరుణగిరి చర్చి లో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషప్ సగిలి ప్రకాష్..

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:

ఖమ్మం కరుణగిరిలో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించినారు . అందుకు ముందుగా ప్రత్యేక పవిత్ర ప్రార్థన పూజ నిర్వహించినారు . అనంతరము జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం మే త్రాసన బిషప్ శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ హాజరైనారు . ఈ సందర్భంగా ప్రజలు వారికి ఘనంగా సన్మానము అందజేసినారు . క్రిస్మస్ కేకు విచ్చేసిన వారందరికీ పంచడం జరిగింది . ఈ సందర్భంగా బిషప్ సందేశం ఇస్తూ ప్రభువు వచ్చి ఉన్నాడు సర్వ మానవాళికి ప్రేమ శాంతి సమాధానము ఇస్తూ ఉన్నాడు దానిని అందరూ పొందుకోవాలి అని , దానికి గుర్తుగా ఈ యొక్క క్రిస్మస్ శుభ ఆశీర్వాదాలు ప్రజలందరూ పొందుకోవాలని , సర్వమానవాళి , శాంతి సహనము , సంతోషాలతో విరాజిల్లాలని ప్రజలు సుఖాలతో అందరం జీవించాలని , సమాజాభివృద్ధికి భాగస్వామ్యం కల్పించుకొని సేవాభావముతో సర్వమానవాళి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించినారు . ఈ కార్యక్రమంలో లేటి సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాదు , కొమ్ము. ప్రసాదు పాల్గొన్నారు . కరుణగిరి ఫాదర్ మాథ్యూ రాజు , సెక్రెటరీ ఫాదర్ , విజయ్ సహాయక గురువులు అంతోని , సెమినారి గురువులు జయరాజు , చార్లెస్ , వినయ్ తదితరులు ఈ యొక్క ప్రార్ధనలో పాల్గొన్నారు . వీరితోపాటు సంఘ పెద్దలు సుదర్శన రావు , నాగరాజు , అంతోటి. రామకృష్ణ , బాలయ్య , బాలస్వామి శాస్త్రి , భాస్కర్ , చిరంజీవి , మోహన్ రావు , జనార్దన్ , సుందరి , సరోజిని , పద్మ తంబిరాజ్ , ప్రభాకర్ వీరబాబు మరియు ఖమ్మం లో గల వివిధ చర్చిలు , రఘునాథపాలెం , బల్లేపల్లి రమణ గుట్ట, దానవాయిగూడెం , కరుణగిరి , గుట్టల బజార్ , గిరి ప్రసాద్ నగర్ , తదితర ప్రాంతాల నుండి ప్రభు బిడ్డలు హాజరైనారు .

## శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిర్ లో దత్త జయంతి వేడుకలు

### దత్తాత్రేయ విగ్రహానికి పంచామృతల తో అభిషేకం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాత వార్త :

ఖమ్మం గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం మార్గశిర పౌర్ణమి శ్రీ దత్త జయంతి సందర్భముగా 27 కలశములతో పంచమృత అభిషేకం , గణపతి పూజ , పుణ్యాహవచనం , శ్రీరుద్ర సహిత దత్తాత్రేయ హోమం , పూర్ణాహుతి , తదుపరి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిర్ చైర్మన్ డా వేములపల్లి వెంకటేశ్వరరావు , సామ్రాజ్యలక్ష్మి , అరవపల్లి నిరంజన్ , కురివెళ్ల జగన్మోహన్‌రావు , గన్నవరపు నాగేశ్వరావు , పివిడి ప్రసాద్ , కాకరపర్తి సూర్యనారాయణ , రమాదేవి , చిమకుర్తి వెంకటేశ్వర్లు , వెంకటలక్ష్మి , నూనె శ్రీను , లక్ష్మి , కొల్లిపర స్రవంతి , నికిత తదితరులు పాల్గొన్నారు .



## 19వ డివిజన్ సీసీ రోడ్ పనులు ప్రారంభ్నిచిన చామకూరి

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 15 ప్రభాత వార్త

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19 వ డివిజన్ సిద్ధార్థ నగర్ లో సిసి రోడ్ల నిర్మాణం కొరకు 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ గారు దగ్గర ఉండి సీసీ రోడ్ల పనులను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, బాలా, శివరం, తిగుల్ల వెంకన్న, దుర్గ, లక్కీ, అజయ్, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## కవి కృష్ణారావుకు ప్రతిభా పురస్కారం

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:

తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదిలా బాద్ లో వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా నిర్వహించిన "" నాగరికతా నీ ప్రయాణం ఎటువైపు ఖిఖి అన్న అంశం పై నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీల్లో కొత్తపల్లి కృష్ణా రావు వ్రాసిన "" గమ్యం లేని నావ ఖిఖి అన్న కవితకు ప్రత్యేక పురస్కారం ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీ మోనశ్రీ మల్లిక్ గారు తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షుడు పిఆర్ఎస్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి గారు, ముఖ్య అతిథి నంది అవార్డు గ్రహీత సాధ నాల వెంకట స్వామి నాయుడు గారు,తెలంగాణ అధ్యక్షు రాలు నవనీత రవీందర్ గార్ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. కొత్తపల్లి కృష్ణా రావు కు జ్ఞాపిక, శాలువా తో సత్కరించి,ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## సమాజ చైతన్యానికి ఉపకరించే కార్యక్రమాలను ప్రజలు మరింతగా ప్రోత్సహించాలి బుగ్గ వీటి సరళ..

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:

ఖమ్మం ఆదివారం భక్త రామదాసు కలక్షేత్రం ఖమ్మం నందు 89వ నెల నెల వెన్నెల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి బుగ్గవీటి సరళ ఐద్వారాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ సమాజ హితాన్ని కోరుకునే చైతన్యం అందించే ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు మరింతగా ప్రోత్సహించాలని నేడు



సమాజంలో కొరవడినటువంటి బాధ్యతలు విలువలు వీటన్నింటిని గుర్తు చేస్తూ సమాజం పట్ల బాధ్యతను వివరించే ఇతివృత్తాలతో అనేక కార్యక్రమాలు చేస్తున్న నెలనెలా వెన్నెల గొప్ప కార్యక్రమం అని అన్నారు. మరియు సమాజం నేను అనే ధోరణి నుండి మనము అనేటువంటి బాటలో నడిస్తే ఈ సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమం ప్రారంభం నుండి మా సహకారం ఉంటుందని భవిష్యత్తులో కూడా ఉంటుందని తెలిపారు మొదటగా నెల నెల వెన్నెల వ్యవస్థాపక సభ్యులు కళాబంధు కీర్తిశేషులు డాక్టర్ బుగ్గ వీటి నరసింహారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రారంభం నుండి ఈ కార్యక్రమాన్ని నిర్మాణంలో కీలక భూమిక పోషించి నేడు ఇంతింతై వటుడింతై అన్నటువంటి స్థితిలో ఉన్న ఈ కార్యక్రమంలో బుగ్గ వీటి నరసింహారావు భాగస్వామ్యం మార్గదర్శకమైనదని వివరించారు కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరిస్తున్న పెద్దలందరికీ ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు సీఏం సుబ్బారావు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ శ్రీ కోన చంద్రశేఖర్ గుప్తా ప్రముఖ న్యాయవాది తదితరులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్‌రావు కే దేవేంద్ర డాక్టర్ నాగబత్తిని రవి య వేముల సదానంద్ యాంకర్ రవీందర్ నందిగామ కృష్ణ వంకాయల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లా టీఎన్జీవో ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం సాయంత్రం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు గారు హాజరై ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ వేల్పాద్రి టీఎన్జీవోస్ నాయకులు జైపాల్ బుల్లెట్ శ్రీను, శ్రీకాంత్, హెల్త్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి రంగమైన ఆటో మోటార్ రంగాన్ని కాపాడుకుందాం

## మోటార్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న పిలుపు

*ఖమ్మం , డిసెంబర్ 15, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ఆటో మోటార్ కార్మికుల పరిస్థితి దీనిదినగండం నూరేళ్ల ఆయుషుగా ఉన్నదని, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసి ఐ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు, ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది, దీనికి ముఖ్యవక్తంగా విచ్చేసిన పాయం వెంకన్న మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికులు అడ్డాలపై కూర్చొని దీనస్థితిలో ఆలోచిస్తున్నారని రాత్రి నేను ఇంటికి వెళ్తామా? కుటుంబాన్ని చూస్తామా ఇంట్లో అవసరాలకు బండి కిరాయి డబ్బులు సంపాదిస్తానా అని దీనస్థితిలో ఆటో మోటార్ కార్మికులు ఉన్నారని వారు తెలిపారు, తెలంగాణలో మహాలక్ష్మి పథకం శ్రీకారం చుట్టి మహిళలకు ఒక వరమైంది కానీ ఆటో క్యాబ్ డ్రైవర్లకు మాత్రమే శాపంగా మారిందని ఆరోపించారు. మోటార్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరిగి ఆటో రంగం కార్మికులు పరిస్థితి దుర్భరంగా ఉందని ఆటో కార్మికులు గాని మోటార్ కార్మికులకు గాని పెరిగిన ధరలు కనుగొనంగా చార్జీలు పెంచుతామంటే ఆటోలు ఎక్కే పరిస్థితి లేదని దీనివల్ల దానిపై ఆధారపడ్డ లక్షలాదిమంది కార్మికుల కుటుంబాలు పూట గడవక రోడ్ల పాలవుతున్నారని వారన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో రవాణా రంగం విస్తరిస్తుందని ప్రజల జీవన మనుగడికి రవాణరంగం కీలకమైందని ప్రభుత్వ రంగంలో ఉన్న బస్సు లారీ తదితర వాహన డ్రైవర్లకు చట్టపరమైన హక్కులు కనీస వేతనాలు, ఈఎస్ఐ పిఎఫ్, తదితర చట్టపరమైన హక్కులు కల్పించాలని కోరారు.రాబోయే కాలంలో మోటార్రంగం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం టి యు సి ఐ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో మోటారంగం కార్మికుల పాల్గొని ఖమ్మంలో ఆటో కార్మికులకు అడ్డాలను ఏర్పాటు చేయాలని ఆటో ఫైనాన్స్ ల దోపిడి నుండి కాపాడాలని వారు కోరారు, ఈ సభలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె లాల్ మియా, రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి ఉపేందర్, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎలదండి బాబు, టి యు సి ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాస్ ములకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు... జిల్లా నూతన కమిటీని ఎన్నిజిల్లా అధ్యక్షులుగా కంకణాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి భద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్కె లాలుమియా, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎడ్లపల్లి ఉపేందర్ కోశాధికారిగా ములకలపల్లి లక్ష్మీనారాయణ తోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.




## శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ అనఘాష్టమి వ్రతం

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

ఖమ్మం కస్బా బజార్ లో శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన నవమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలు ఆదివారం దిగ్విజయంగా జరిగాయి . శ్రీ దత్త క్షేత్రం అయిన గిరినార్ నుండి శ్రీ దత్త పాదుకలు కూడా వచ్చాయి . 53వ సామూహిక శ్రీ అనఘాదేవి సమేత శ్రీ దత్తాత్రేయ స్వామి వారి శ్రీ అనఘాష్టమి వ్రతాలు , శ్రీ లక్ష్మీ గణపతి హోమం , శ్రీ దత్తాత్రేయ స్వామి వారి హోమం నిర్వహించారు . స్వామి వారి పాదుకలకు పండ్ల రసాలు మరియు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉరిమెళ్ళ కృష్ణ ప్రసాద్ , వానప్రస్థాశ్రమ చైర్మన్ శ్రీ మాదిరాజు అశోక్ , రంగనాయకి దంపతులు , దేవీ ఉపాసకులు నారుమంచి వేంకట అనంత కృష్ణ శర్మ , జోష్యుల శ్రీనివాస్ , దత్త భక్తులు సుబ్రహ్మణ్యం , పరిశ కృష్ణ ప్రసాద్ , పాల్వాయి మధు , జయంతి సుగుణ , నల్లా శంకర్ , చిరువ్యాపారాల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి రవి , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా , షేక్ ముక్తార్ మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో దత్త భక్తులు సుమారు మూడు వేల మంది స్వామి వారి మహా అన్నదానం లో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు .



## ఎంపీ వద్దిరాజు తల్లిదండ్రులు నారాయణ వెంకటనర్సమ్మల స్మృతి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గంటా

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 15 ప్రభాత వార్త*

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రస్వగ్రామంమహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో ఆయన తల్లిదండ్రులునారాయణవెంకటనర్సమ్మల స్మృతి కేంద్రాన్నిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితర ప్రముఖులుసందర్శించారు.కేసముద్రం మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం నిర్మించిన ఏం.కే.కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన గంటా శ్రీనివాసరావు ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర స్వగ్రామాన్ని సందర్శించి నారాయణవెంకటనర్సమ్మల స్మృతి కేంద్రానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి వెంట ఎంపీ రవిచంద్ర అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, తమ్ముళ్లు వద్దిరాజు మోహన్, వెంకటేశ్వర్లు,మున్నూరుకాపు ప్రముఖులు వీ.ప్రకాష్,రౌతు కనకయ్య ,సీ.విఠల్,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్, డాక్టర్ జే.ఎన్.వెంకట్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,దుర్గం రవీందర్,ఊసా రఘు తదితరులు ఉన్నారు.



## జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గెలుపొందిన కుక్కల మహేష్ ను అభినందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 15 ప్రభాత వార్త*

ఇటీవల జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా గెలుపొందిన కుక్కల మహేష్ను మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ ఆదివారం తుమ్మల క్యాంపు కార్యాలయంలోఅభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్,వేజెల్ల సురేష్ గారు,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మహ్మద్ ఆశ్రీఫ్,నాళం సతీష్,దొబ్బల సురేష్,బెల్లంకొండ వాసు,యలనాటి కోటేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య,కాటేపల్లి క్రాంతి, తుపాకుల శ్రీను,కూరపాటి ఉదయ్ ,ఆల్ సాద్,కుక్కల మహేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు






## చావా రవి కుటుంబాన్ని పరామర్శించి మంత్రి

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 15 ప్రభాత వార్త*



Brs పార్టీ నాయకుడు చావా రవి భార్య వెంకట లక్ష్మి ఇటీవల అన్నరోగ్యతో మరణించ్చిది. వారి కుటుంబాన్ను మాజీ మంత్రి పువ్వడ అజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. అయన వెంట కార్పొరేటర్ల వలరాజు,తీళిళీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఖమ్మం ఈస్థటిక్స్ సాహిత్య పురస్కారాల సభ..

### ప్రముఖ కవుల చేతుల మీదుగా పుస్తకావిష్కరణ..

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 15, ప్రభాత వార్త:*

తెలుగు సాహిత్యరంగంలం నూతన ఒరవడి తో ఖిఖమ్మ టక్స్ఖి వారు, కవులను ప్రొత్సహించేందుకు నిర్వహించే పురస్కారాల సభ ఆదివారం రాత్రి ఖమ్మం లోని డి పి ఆర్ సి భవనంలో నిర్వహించారు. ఆధ్యంతం ఎంతో ఆలోచనాత్మకంగా జరిగిన సభకు ప్రముఖ కవి రచయిత, రవి మారుత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథులంగా ప్రముఖ స్త్రీవాద రచయిత్రి) ఓలా, ప్రముఖ కవులు ఆకినేని కుటుంబరావు, ఎల్ ఎస్ ఆర్ పూసాద్, ఉషా. ఎస్. గాని, 5. రఘు పాల్గొని ప్రసంగించారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో కవిత్వానికి, కథలకు "సముచిత స్థానం ఉందని, వీటిని మరింత ప్రోత్సహించేందుకు భవితరాలకు బాటలు వేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఖమ్మం ఈ స్టాటిక్ కమిటీ వారు మాట్లాడుతూ సాహిత్య పోటీలకు కథలను, కవిత్వ సంపుటాలను ఆహ్వానించగానే వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విచ్చేసిన కవులకు రచయితలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.120కిపైగా కవితా సంపుటులు, 140కి పైగా కథలు రావడం, కమిటీ అభ్యర్థన మేరకు కవిత్వానికి ముగ్గురు, కథలకు ముగ్గరు న్యాయ నిర్ణేతలుగా వ్యవరించారు. అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పలువురు కవులకు పురస్కారాలు లభించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వి. గోపి, కె .వి మన్ సింహా, సరిహద్దు గఫూర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.








## అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పల ఇరుముడి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15 :



మణుగూరు శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాలదారులకు సామూహికంగా యాకయ్య గురుస్వామి ఇరుముడి కట్టారు. అయ్యప్పమాల ధరించిన 50మంది స్వాములకు ఇరుముడి కట్టారు. ఆలయప్రాంగణంలో స్వామియేశరణమయ్యప్ప అంటూ అయ్యప్ప శరణాలతో ఆలయం మార్మోగింది. అనంతరం మాలదారులకు ప్రత్యేకంగా తయారుచేసిన ప్రసాదాలను స్వాములు, భక్తులు స్వీకరించారు. ప్రత్యేక పూజలతో కఠిననియమాలను ఆచరించి 41రోజుల దీక్షాకాలం పూర్తిచేసిన మాలదారులు అయ్యప్పస్వామికి ఎంతో ప్రీతికరమైన అభిషేకప్రియునికి ఇరుముడి నెయ్యి సమర్పించేందుకు ప్రత్యేక వాహనాల్లో శబరిమలై తరలినారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం శ్రమించాలి

- మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15 :

ప్రతిఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం శ్రమించాలని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్ నూకారపు రమేష్, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, రామకోటి, అన్నమనేని రాజేశ్వరరావు, తిరుపతమ్మ, నాగేశ్వరరావు, ఎస్కే.పెంటుమియా, ఎస్కే.హుస్సేన్, రమణ, కాయం తిరుపతమ్మ, చిడెం నాగేశ్వరరావు, తులసి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంటి వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15 :

నేడు మణుగూరు ప్రభుత్వ ఏరియాఆస్పత్రిలో గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల్లో కంటి శుక్లాలతో బాధపడుతున్న వారికి కంటివైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ జి.సంజీవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మానవత్వం చాటిన రవీందర్ రెడ్డి

**విద్యార్థి అమూల్యకు వైద్యసాకారం**

**నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించిన**

**మంత్రి సీతక్క,ధనసరి సూర్య.**



పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 15.

మండల పరిధిలోని పెంటన్నగూడెం గ్రామానికి చెందిన గురుకుల విద్యార్థి గుమాసు అమూల్య ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురైంది.పాల్వంచ లోని నవభారత గురుకుల విద్యాలయంలో అమూల్య 9వ తరగతి చదువుతుంది. వాలీబాల్ ప్లేయర్ అయిన ఈమె ఇటీవలే జరిగిన సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొంది.అమూల్య జట్టు మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో విజయం సాధించి ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంది. ఇటీవలే తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురైన అమూల్యను తల్లిదండ్రులు భద్రాచలంలోని కిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ప్లేట్లెట్స్ పడిపోయి, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉండటంతో ఆరోగ్య పరిస్థితి విషమించిందని ఆసుపత్రి వైద్యులు కుటుంబ సభ్యులకు సూచన చేస్తూ మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.వైద్యుల సలహా మేరకు అమూల్య కుటుంబ సభ్యులు చేసేది ఏమి లేక బిడ్డను బతికించుకోవడం కోసం ఆదివారం తెల్లవారుజామున నిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు.కానీ బెడ్స్ ఖాళీ లేవని ఆసుపత్రి బాధ్యులు తిరస్కరించారు.దీంతో కుటుంబ సభ్యులు చేయాలో తెలియని పరిస్థితిలో ఆందోళన చెందారు.బిడ్డను కాపాడుకునే తపన ఆందోళనలో సమీపంలో వున్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో అమూల్యను ఐ సి యు లో ఉంచి వైద్యం ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రానికే సుమారు 50 వేల ఖర్చు అయ్యాయి. అమూల్య తండ్రి చిన్న వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నడు. విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు తన వెంట తీసుకెళ్లిన డబ్బులు మొత్తం కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేతుల్లో చిల్లి గవ్వ లేక తండ్రి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు హైదరాబాద్లో ఒక్కరోజుకే నానా అవస్థలు ఎదుర్కొన్నారు. బీదవాళ్లకు పెద్ద జబ్బులు వస్తే ఇక మరణమే శరణ్యంగా భావించాల్సిన పరిస్థితి,చేతుల్లో డబ్బులు లేక ఆ ప్రైవేట్ ఆస్పత్రిలో గంట గంటకు మందులు,రకరకాల వైద్య పరీక్షల పేర బిల్లులు కట్టలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న అమూల్య కుటుంబ సభ్యులు తమ బాధను మంత్రి సీతక్క,ఈమె తనయుడు ధనసరి సూర్య దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించిన మంత్రి సీతక్క,కుమారుడు సూర్య నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించేందుకు తక్షణ చర్యలకు సహకరించారు. దీంతో అమూల్య కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి నుంచి రాత్రికి రాత్రి నిమ్స్ కు తరలించారు.మంత్రి కలగజేసుకుంటే గాని నిమ్స్ ఆసుపత్రిలో బెడ్,వైద్యం అందలేదు. ఈ నేపథ్యంలో నిమ్స్ కు తరలించే విషయంలో మండలానికి చెందిన ఇ బయ్యారం గ్రామ నివాసి ఉడుముల రవీందర్ రెడ్డి సైతం సహకరించారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి అక్కడ వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం రవీందర్ రెడ్డి కృషి చేయడమే కాకుండా బాధిత కుటుంబానికి తానున్నానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.క్లిష్ట పరిస్థితుల్లో వున్న వెంకటేశ్వర్లు కుటుంబానికి రవీందర్ సహకారం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచాడు. తన కుమార్తె వైద్య సేవలకు సహకరించిన స్థానికులు ఉడుముల రవీందర్ రెడ్డికి అదేవిధంగా మంత్రి సీతక్క వారి కుమారుడు ధనసరి సూర్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆపరేటర్ రుద్రాక్షల కృష్ణ కుటుంబానికి రూ.73,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరిలే షిఫ్ట్ ఇన్‌చార్జి ఎం.నర్సింహారావు, అండర్‌మేనేజర్ భార్గవ్, ఇంజనీరు వెంకటరమణ, ఓర్‌మెన్లు సుదీప్, రాజ్‌కుమార్, సయ్యద్ నయామత్ హుస్సేన్, మల్లికార్జునరావు, రవికుమార్, గిరీష్‌రెడ్డి, శ్రీధర్, హనుమాన్‌బాబు, సత్యనారాయణ, యాకూబ్‌పాష, రాజేందర్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శనివారం రాత్రి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులు 4కి నగదుచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం తహశల్దార్ నాగప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు ఎర్రా సురేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యాపారవేత్త కటుకూరి సుబ్బారావు మృతి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కటుకూరి సుబ్బారావు (72) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు ప్రజలు కిరాణా షాపు యజమానులు వ్యాపారస్తులు లక్ష్మీనగరంలోని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దుమ్ముగూడెం మండలంలో వ్యాపార రంగంలో కటుకూరి సుబ్బారావు పేరుపొందారు..

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

దుమ్ముగూడెం. ప్రభాతవార్త



భద్రాచలంలోని శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది తొలుత ఈ శిబిరాన్ని దుమ్ముగూడెం ఎస్సై గణేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల ప్రజల ఆరోగ్య కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు అనంతరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ సూరపునేని శ్రీకాంతి లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఈసీజీ షుగర్ బిపి పలు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం ఇటువంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు లక్ష్మీనగరం గ్రామ పెద్దలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: వాహనదారులు జాగ్రత్తలను పాటిస్తూ నిబంధనలను అతిక్రమించకుండా వాహనాలను నడపాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జగదాంబసెంటర్ కూడలి వద్ద జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని, డ్రైవింగ్ లైసెన్సులు లేని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాహనదారులందరూ ఖచ్చితంగా వాహన ధృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. తప్పని సరిగా వాహనాలకు నెంబర్‌ప్లేట్స్, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ ధరించాలని సూచించారు. కొత్తసంవత్సరం సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా





సరైన పద్ధతులను అనుసరించాలని ప్రమాదాల నివారణకు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గంజాయి, షీటీమ్స్, సైబర్ నేరాలపై, బ్యాంక్ ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీ వివరాలు తెలువవద్దని అవగాహన కల్పించారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూలింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేయవద్దన్నారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలను సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మత్తుపదార్థాలు విక్రయించినా, సేవించినా వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ మోసాలపై 1930, వేధింపులకు సంబంధించి 100కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్రతి ఇంటికి ఇంటినెంబర్ ఉండాలి: చైర్మెన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇళ్లు నిర్మించుకుని ఇంటి నెంబర్లు లేని ప్రతి ఇంటికి ఇంటి నెంబర్లు ఉండాలని ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడారు. స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి నెంబర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్లను కేటాయించనున్నట్లు తెలిపారు. అర్హులై ఇంటి నెంబర్లు లేని వారు తమ వద్ద ఉన్న ధృవీకరణ పత్రాలను పురపాలక అధికారులకు చూపిస్తే పరిశీలించి ఇంటి నెంబర్లను కేటాయిస్తామన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ఇల్లెందు పాలకవర్గం ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మొదటిగా 12, 13వార్డులలో వాటర్ ట్యాంకు వద్ద క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో ఇళ్లు ఉండి ఇంటి నెంబర్లు లేనివారు ఈ క్యాంపులో అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం



గుండాల, ప్రభాతవార్త: గుండాలలో కొత్తగూడెంకు చెందిన ఇండియన్ ఆప్టికల్స్ ను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాను ఏర్పాటు చేశారు. ఆదివారం ఆర్ఎంపీ వైద్యులు ఎం.డి.మహమూద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 150 మంది కంటి పరీక్షలను చేయించుకున్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి 50శాతం రాయితీతో ఇళ్ళు అద్దాలను అందజేశారు. ఇండియన్ ఆప్టికల్స్ ఫౌండర్ ఉమర్ ఆధ్వర్యంలో డీఈవో నాగలక్ష్మి కళ్ల అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.అలీమ్, కోటి, వంశీ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టాలని బొగ్గు లారీలు ఆపి గ్రామస్తుల ఆందోళన

టేకులపల్లి,ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని నుంచి బొగ్గు టిప్పర్ల వల్ల వచ్చే దుమ్ము ధూళితో ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పాడుతుందని, తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదివారం రేగులతండా, దాసుతండా గ్రామస్థులు లారీలను ఆపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రేగులతండా గ్రామస్తులు మాట్లాడారు...ప్రభుత్వం, సింగరేణి బొగ్గు లారీలను ఎన్నో సార్లు ఆగి ఆందోళన చేసిన పట్టించుకున్న వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు తిరగడం వలన ఇంట్లోకి దుమ్ము,ధూళి వెళ్ళి ఇంట్లో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించట్లేదని వాపోయారు. గుంతలు వద్ద రోడ్లను



మర్మమత్తులు చేయాలని కొత్త రోడ్లను వేయాలన్నారు.సింగరేణి ద్వారా రూ. కోట్లల్లో ఆదాయం ఉన్న రోడ్ల మర్మమత్తులు చేయకపో వడం, లారీలపై టార్పలిన్‌పై, ఓవర్‌లోడ్‌తో బొగ్గు రోడ్లపై పడుతున్న చర్యలు తీసుకోవట్లేదని సింగరేణిపై విమర్శలు చేశారు. సింగరేణి అధికారులు చూసి పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం స్పీడ్‌గా చేపట్టాలని, దుమ్ము, దూళికి నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలిసులు, రోడ్డుపై పట్టించుకున్న వారే లేరని ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను, సింగరేణి అధికారులను విమర్శిస్తున్నారు.

## ఇల్లెందులో ప్రతిష్టాత్మకంగా సిపిఎం మహాసభలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతావార్త: ఈ నెల 20, 21 తేదీలలో ఇల్లెందులో సిపిఎం జిల్లా మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. ఆదివారం స్థానిక ఏలూరి లక్ష్మీనారాయణ భవనంలో మహాసభల జయప్రదంకై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభలు మొదటి సారిగా ఇల్లెందులో నిర్వహిస్తున్నామని ఈ సభలకు రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటుగా అన్ని మండలాల ముఖ్యనాయకులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. బొగ్గు పుట్టినిల్లైన ఇల్లెందులో జిల్లాలో చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణపై చర్చజరగనుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిపిఎం రాజీ పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. రెండు రోజులపాటు జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజె రమేష్, జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్, కొలిపాక మల్లయ్య, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్‌రావు, సుల్తానా, సంధ్య, వెంకటేశ్వర్లు, మరియా, కొడెం బోస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులుగా సామా భానుప్రకాష్‌రెడ్డి

**ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణాలను మాఫీ చేయాలి...**

**రైతు భరోసాను రైతుల ఖాతాలో సత్వరమే జమ చేయాలి....**



కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్తలింగాల ఫంక్షన్ హాల్‌లో జరిగిన భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్షుడిగా సామా భాను ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శిగా శబరీనాథ్‌లు ఎన్నికైయ్యారు.అదే విధంగా ఉపాధ్యక్షులుగా సత్తి నర్సింహారావు, కోశాధికారిగా కొమ్మినేని భద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జోన్ కార్యదర్శి వందనపు రామారావులు మాట్లాడుతూ... కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు బాధ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి రూ.2లక్షలు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా వెంటనే చేయాలని, రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమచేసి పెట్టుబడుల సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం పూర్తిగా అందలేదని,ప్రభుత్వం పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు.మండలంలో విద్యుత్, రెవిన్యూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పలువురు రైతులు బీకేస్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో బీకేస్ మాజీ జిల్లా కన్వీనర్ మల్లెంపాటి రమేష్, జిల్లా కార్యదర్శి అన్నం రామారావు, తాళ్ళూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన పెద్ద లచ్చతండాలో చోటుచేసుకుంది . ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... కుటుంబ కలహాలతో అజ్మీర మోతీలాల్ భార్య అజ్మీర బోడి (39) మనస్థాపం చెంది పురుగుమందును ఈ నెల 8న సేవించింది. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం 108లో ఆమెను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు అజ్మీరా నవీన్ సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ ఆదివారం తెలిపారు.

# మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

## రామాలయ శంకుస్థాపనలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
## అంగన్‌వాడీ నూతన భవనాన్ని ప్రారంభించిన



**దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా



మండలంలోని సీతారంపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయ శంకుస్థాపన జారె పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకుస్థాపనలో నాయకులు ఎల్లిన రాఘవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వాసం రాణిలతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ:

మండలంలోని నాచారం, తొట్టిపంపు, తాటిమల్లప్పగుంపు, జమేదారు బంజర గ్రామాల్లో పర్యటించిన జారె లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా నేరుగా అందజేశారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. తాటిఇమల్లప్పగుంపులో ఇటీవల అనారోగ ్యంతో మరణించిన తాటి కన్నారావు కుటుంబాన్ని పరామర్శించారు.



అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే: మండల పరిధిలోని జమేదారు బంజరలో రూ.10లక్షల ఎఫ్ఎఫ్‌సి నిధులతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల కొత్త అంగన్‌వాడీ భవనాలు నిరి ్మంచడం జరుగుతుందని అన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటి చైర్మన్ వాసం వాణి, పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, చామర్తి గోపిశాస్త్రి, ముల్లపూడి వెంకటేశ్వరావు, కుంజా సూరిబాబు, సిడిపిఓ హేమ సత్య, సూపర్‌వైజర్‌లు సత్యవతి, సాలమ్మ, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్‌లు రాజ్యలక్ష్మి, లక్ష్మి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయకపోడు సేవా సంఘ సభ్యులు

**దమ్మపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను తెలంగాణ రాష్ట్ర నాయకపోడు సేవా సంఘం అధ్యక్షులు పసల బుచ్చయ్య ఆద్వర్యంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి ఆదివాసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జారెను కలుసుకున్న నాయకపోడు సంఘ నాయకులు మాట్లాడుతూ ఇటీవల దమ్మపేట మార్కెట్ కమిటి చైర్మన్‌గా నాయకపోడు కులానికి ప్రాధాన్యత ఇచ్చి సీనియర్ కాంగ్రెస్ నాయకులైనటువంటి వాసం రాణి శ్రీనివాస్‌కి అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు గాను సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే జారెను ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో నాయకపోడు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి



తీసుకువెళ్ళారు. ఎమ్మెల్యే జారె మాట్లాడు తూ నాయకపోడు కులానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నాయకపోడు కులానికి ప్రాధాన్యత సంతరించేలా కృషి చేసి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాయకపోడు కుల సభ్యులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సేవా అధ్యక్షురాలు రమ కృష్ణయ్య

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి ఇల్లందు ఏరియా నూతన సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్ అషోషియేషన్ అధ్యక్షురాలుగా వీసం రమ కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం స్థానిక వై.సి.ఓ.ఎ. క్లబ్, 24 ఏరియాలో ఏర్పాటుచేసిన పరిచయ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి శిక్షకులు మరియు సేవా సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ జె.కె.ఓసి ప్రభావిత గ్రామా మహిళలకు మరియు పురుషులకు సింగరేణి సేవాసమితి ద్వారా స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ రకాల వృత్తి



నైపుణ్య కోర్సు లలో ఉచ్చింతంగా శిక్షణ అందిస్తున్నామని, ఈ యొక్క శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందేలాగ కార్యాచరణ రూపొందిచుకోవాలని సేవా ట్రైనీస్ ని కోరారు. అదే విధం గా సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 17వ తారీఖున నిర్వహించబోయే వెల్ బేబీ షో కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన 18న స్థానిక సి ఈ ఆర్ క్లబ్ జెకె కాలనీ నందు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్స నల జీ.వి. మోహనరావు, సేవాసమితి సమన్వయ అధికారి కె.సాయి స్వరూప్, సేవాసమితి కోఆర్డినేటర్ కోట సాంబయ్య, సేవా సభ్యులు మరియు ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గామ పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం :కోరం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** గామ పౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.టేకులపల్లి మండలంలోని బేతంపూడి గ్రామపంచాయతీ వెంకటయ్య తండ గ్రామంలో ఆదివారం శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా ..గ్రామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న నిరుపేదలకు నిత్యవసర వస్తువులు , ఆరోగ్య భద్రత విద్యా భద్రత ,ఉద్యోగ భద్రత ద్వారా ఆర్థిక సహాయం అందించడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రాజెక్టు డైరెక్టర్ బి రఘు నాయక్ . టేకులపల్లి మండల కోఆర్డినేటర్ పోరండ్ల రమేష్ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్. కుర్రా అనిల్ రేఖ శివాజీ కుంజ వీరభద్రం. కొల్లూరి సాయి. తరుణ్ వెంకన్న సాయి పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:** గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ లో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నందువలన సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు ఇవ్వడానికి రావద్దు అని తెలిపారు.

## ఈయేడాదైనా హైలెవల్ బ్రిడ్జినిర్మాణం శంకుస్థాపన జరిగేనా?

**గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:** కంప్యూటర్ రంగంలో ఎంతో ముందడుగు వేస్తున్న యుగంలో కూడ సరియైన రహదారి మార్గం లేక బడికివెళ్ళే పిల్లలు, పట్టణాలకు కూలీపనులకు వెళ్ళే కూలీలు, అత్యవసర పరిస్థితులు ఎదర్కొంటున్న రోగులు నిత్యం అష్టకష్టాలు పడుతున్నా ప్రభుత్వాలకు పట్టింపు లేకుండా పోతున్నాయని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంలో కాలయాపన చేస్తు ప్రభుత్వాలు మారుతున్నాయే గాని ఈప్రాంత ప్రజల అష్టకష్టాల గోడు తీరడం లేదని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆదివారం సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద దర్నా చేపట్టారు. మన సమస్యలు, హక్కుల కోసం పోరాడాల్సిన పనిలేదని మనప్రభుత్వంలో తీర్చుకోవచ్చుని, తెలంగాణ ఏర్పడితే ప్రజల కష్టాలు తీరుతాయని స్వరాష్ట్రాన్ని సిద్దించుకొని ఏర్పాటు జరిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడ సిపిఐ పార్టి ఆద్వర్యంలో, మండల అఖిలపక్షం ఆద్వర్యంలో ఎన్నో దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఇదిగో, అదిగో సర్వేలు, నిధులు మంజూరు అంటు మభ్యపెట్టి 10యేండ్ల పాలనలో ఎన్నికల సమయంలో చివరికి శిలాఫలకంతో కాలయాపనతో సరిపెట్టిందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రాంపురం, మద్దివంచ పంచాయితీల గ్రామాల గిరిజన ప్రజలు అరిగోసలు పడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యేలకు తెలిసినా కనీసపట్టింపు లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకుంటామని ఎన్నికల సమయంలో గ్రామాలలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, ఈకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ఈప్రాంత ప్రజల గోసలు పట్టించుకోవా లన్నారు. ఈయేడాదిలోనైనా ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణా నికి పూనుకోవాలని లేని యెడలా గ్రామాల ప్రజలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# అన్ని రకాల ధాన్యాల్ని కొనుగోలు చేయాలి

## ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి

*కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు విన్నవించారు. కారేపల్లి మండలం రావోజీతండాకు చెందిన లాక్మ అనే రైతు తన వద్ద ఎంటీయు రకంను కొనుగోలు చేయటం లేదని ధాన్యం తీసుకోని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తో కలిసి వైరా ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వైరా ఏడీఏ తో మాట్లాడారు. రైతుల అన్ని రకాల వద్ద కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. దొడ్డు రకం వడ్ల కొనుగోలుకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కేవలం బీపీటీ రకాన్ని మాత్రమే మిల్లర్లు తీసుకుంటున్నారని ప్రభుత్వం ప్రకటించిన మిగతా సన్న రకాల కొనుగోలుకు మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కారేపల్లి మండలంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభం అవుతాయని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వచ్చి ఉందన్నారు. ఈసమయంలో రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లు ముందుకు రావటం లేదని చేతులు ఎత్తేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కొండెబోయిన ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్‌నాయక్, ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

*వైరా, డిసెంబర్15,ప్రభాతవార్త:*

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ఆదివారం వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వరనయంలో ఘనంగా వైరాలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా వెంకటకృష్ణారావు, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు అమరణ నిరహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడని ఆంధ్రులకు భాషా పరియోక్త రాష్ట్రాలు ఏరానపటుకు కారణభూతుడయ్యాడని, మహాత్మాగాంధి బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు పొట్టి





శ్రీరాములు అని అన్నారు. నూకల ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు భారతదేశంలో అంటరానితనం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పోరాడిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. అనంతరం మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ మనందరం ఆ మహానీయుడు యొక్క గొప్పతనం తెలుసుకోవాలని పోరాటపటమని అలవరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వైరా మండల మహిళా అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, రాయల రోజా, మిట్టపల్లి పద్మజ, అనుమోలు కుమారి, మిట్టపల్లి మజంఉల, కొణతం గీత, వజినేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాదరావు, గ్రంధి లక్ష్మీనరసయ్య, మిట్టపల్లి భాస్కరరావు, పెనుగొండ రామారావు, కొత్తూరి రమణ, మిట్టపల్లి శివ, నాగభూషణం, మిట్టపల్లి జనగ్, కొణతం శ్రీను, రాయపూడి వెంకటేష్, వనమా వెంకటేష్, అనుమోలు భాస్కర్‌రావు, గజ్జల మాణిక్యమ్మ, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల అన్నపూర్ణ, నూకల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి కృష్ణవేణి, మిట్టపల్లి అరుణ, మిట్టపల్లి సుధారాణి, మిట్టపల్లి సరిత, వజినేపల్లి సునీత, రంగా వాసవి, అనుమోలు రజిత త పాల్గొన్నారు.

# గొండెల రవికుమార్ అభినందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*వైరా, డిసెంబర్15,ప్రభాతవార్త:*

వైరా మండల కాంగ్రేస్ సేవాదళ్ నాయకుడిగా వైరాకు చెందిన గొండెల రవికుమార్ ఎంపికకావడం చాలా సంతోషదాయకమని కాంగ్రేస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సేవా కార్యకర్తలు పనిచేస్తారని వారితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వైరా మండలంలో కాంగ్రేస్ పార్టీని ముందుకు తీసుకెళ్లే విధంగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపిలు రామ సహాయం రఘురామిరెడ్డి, రేణుకాచౌదరిలకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని, గొండెల రవికి అభినందన తెలియజేసి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొని మాట్లాడి ఆయనను అభినందించారు. రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర కార్యదర్శి కొదుమూరు దయాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు



సయ్యద్‌గౌస్, కాంగ్రేస్ నాయకులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు, మండల అధ్యక్షులు నర్సిరెడినడ, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, దాసరి ఇమ్మానేయులు, కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్ తదితరులు పాల్గొని అభినందించారు.

# సాయి మందిరంలో దత్త జయంతి

*వైరా, డిసెంబర్15,ప్రభాతవార్త:*

వైరా సాయిబాబా మందిరంలో దతనత జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్తులు దత్త జయంతి వేడుకలు నిర్వహించి సాయిబాబాను దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు మాట్లాడుతూ దత్త జయంతి అనేది విష్ణు అవతారమైన దత్తాత్రేయుని గౌరవర్థాం జరుపుకునే హిందూ



పండుగని దత్తాత్రేయ భగవానుడు బ్రహ్మవిష్ణు, శివుని సమ్మేళన అవతారంగా నమ్ముతారని వివరించారు. భక్తుల విశ్వాసం సమయం యొక్క అడ్డంకులను అదిగమిస్తూ జ్ఞానం, స్వీక



సాక్షాత్కరానికి ప్రతి కని అనుచరులు నమ్ముతారు. దత్త జయంతి పౌర్ణమి రోజున వస్తుందని, దీనిని పూర్ణిమ అని కూడా అంటారని తెలిపారు. అనంతరం మహిళా భక్తులచే దత్తాత్రేయునికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*కారేపల్లి : డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో గల వెంకటసాయి నగర్‌లో జరిగిన ఓణి కట్టు వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఆయన తనయుడు మాలోత్ విఘ్నేష్‌నాయక్ లు ఆదివారం హాజరైనారు. రాము శారధ దంపతుల కుమార్తె సాయి ఆరాధ్య ఓణిల వేడుకలో పాల్గన్న ఎమ్మెల్యే చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, కాంగ్రెస్ నాయకులు ఎండీ.యాకూబ్‌అలీ, కిలారి అప్పారావు, ఎండీ.హనీఫ్, మేదరి రాజా, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గాంధీ, కిలారి అప్పారావు, షఫీ, జర్పుల ప్రసాద్, జానీ, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలి

*కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

పార్మసిటీ కోసం లగచర్లలో భూ సేకరణను అడ్డుకున్న రైతులపై పెట్టిన



కేసులను ఎత్తి వేయాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబర, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రైతులపై నిర్భాంధాలు ఆగటం లేదన్నారు. అభివృద్ధి పనులకు భూముల సేకరణ అవసరమైతే రైతులను ఒప్పించి సేకరించాలని తప్ప రైతులను బెదిరించి, నిర్భంధించి భూములను తీసుకోవటం ప్రభుత్వ ప్రతిష్టకు నష్టదాయమన్నారు.లగచర్ల ఘటనలో రైతులను సంఘ వ్యతిరేక శక్తుల మాదిరిగా బేడీలతో ఆసుపత్రికి, జైలుకు తరలించటం ఆక్షేపనీయమన్నారు. దీనికి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులనుఎత్తివేసి ప్రభుత్వం రైతు పక్షం ఉన్నామని నిరూపించుకోవాలన్నారు. రైతుల ధాన్యం కొనుగోలులో సమస్యలు వస్తున్నాయని వాటిపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లభినేని మురళి, షేక్ సైదులు, పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ పాల్గొన్నారు.

# బోడేపూడి వైద్యశిబిరం విజయవంతం

*వైరా, డిసెంబర్15,ప్రభాతవార్త:*

వైద్యరంగంలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు. బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం జరిగే వైద్యశిబిరం క్రమం తప్పకుండా 114 నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు, రవి మాట్లాడుతఊ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. కార్పొరేట్ వైద్యం సేవ కంటే, లాభంకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని, భవిష్యత్తులో మధ్యతరగతి, ధనిక వర్గాల ప్రజలు కూడా కొర్పరేట్ వైద్యం పొందడం భారం అవుతుందని అన్నారు. వైద్యరంగంలో ప్రభుత్వం నిధులు కేటాయింపులు పెంచి ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు వైద్యసేవలు అందిచంఆరు. 114 నెలల క్రితం ప్రారంభమైన బోడేపూడి వైద్యశిబిరం డాక్టర్లు, బృందం క్రమం తప్పకుండా హాజరుకావడం వలన విజయవంతంగా ముందుకు సాగుతుందని సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, భారవి అన్నారు. వేలాది మందికి వైద్యసేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, తోటనాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, యనమద్ది రామకృష్ణ, శ్రీనివాసరెడినడ, కంభంపాటి సత్యనారాయణ, మల్లెంపాటి ప్రసాద్, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1262, 1272 రకాలు సన్నాలు కాదా...?

- ఈ రెండు రకాలను కొనేందుకు మిల్లర్ల కొర్రీలు..
- కొనుగోలు కేంద్రాల్లో స్థంభించిన కాటాలు..
- తరుగు తీస్తేనే కాటా వేస్తామంటున్న మిల్లర్లు..





పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త
మండల పరిధిలోని అనేక గ్రామాల్లో రైతాంగం పండించిన 1262, 1272 రకం వరి ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. దీంతో 1262, 1272 రకం ధాన్యం కాటాలు గత పది రోజుల నుండి వేయడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన సన్నరకం ధాన్యాన్ని మిల్లర్లు కొనేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఐకెపి కేంద్రాల్లో ధాన్యం రాశులు మూలుగుతూ ఉన్నాయి. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో వరి రైతులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం కూడా నిబంధనలకనుగుణంగా ఉన్నా వడ్లు తూర్పార బోసినప్పటికీ కొనే దిక్కు లేకపోయింది. దీంతో రైతులు ధాన్యం కేంద్రాల్లోనే పడిగాపులు పడాల్సి వస్తుంది. అయితే మిల్లర్లు క్వింటాకు రెండు మూడు కేజీలు తరుగు తీస్తే కాటాలు వేసుకుంటామని చెప్పడంతో వేచి చూడలేని రైతులు కొంత మంది ఇప్పటికే ధాన్యం కాటాలు వేసేశారు. రాష్ట్ర ప్రభుత్వం గింజ కూడా తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెబుతున్నప్పటికీ 1262, 1272 రకం ధాన్యం కొనుగోలు చేసే విషయంలో మిల్లర్లు మాత్రం పేచీ పెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తోలి 20 రోజులు గడుస్తున్నా కాటాలు జరపకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పలు కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు మిల్లర్లతో మాట్లాడి రెండు కేజీల నుండి ఐదు కేజీల వరకు తరుగుకు రైతులను ఒప్పించి కాటాలు జరుపుతున్నారు. నాణ్యత సరిగా ఉండి, ఎటువంటి తేడా లేకపోయినప్పటికీ తరుగు తీయడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని మండల పరిధిలోని అనేక కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన 1262, 1272 సన్నరకం ధాన్యం కొనుగోళ్ళను సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని మండల రైతాంగం కోరుతోంది.

కొసమెరుపు....
అయితే ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ వేస్తుండటంతో రైతులు తమ ఘోసను రాజకీయ నాయకులకు చెప్పుకున్నా, బోనస్ వస్తుంది కదా తరుగు ఇస్తే ఏమి పోతుందని నాయకులు జవాబు ఇవ్వడంతో రైతులు చేసేదేమీ లేక చూస్తు ఉండిపోతున్నారు.

# మీ కుటుంబానికి చేతబడి చేశారు...

- విరుగుడు చేయాలంటే రూ. 50 వేలు ఇవ్వండి..
- లేదంటే మీ కూతురు కూడా చనిపోతుంది...
- రూ.50 వేలు అడిగి రూ. 7,500-లకు ఒప్పందం...
- రూ.3500-తో పరారు...



తల్లాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త
ఆదికాలం నుండి ఆధునికయుగంలో అడుగు పెట్టి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తుండగా ఇంకా చేతబడి, బాణామతి నమ్మే పరిస్థితిలో ప్రజలు ఉన్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. తల్లాడ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఇండియాకు దగ్గరలో ఓ యువకుడు ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పదిహేను రోజుల క్రితం మృతిచెందాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా ఆదివారం ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆ ఇంట్లోకి ప్రవేశించి మీ కుటుంబానికి చేతబడి చేశారు.. అందుకే నీ భర్తచనిపోయాడు.. తక్షణం శాంతి పూజలు చేయకపోతే నీ కూతురు కూడా చనిపోతుంది.. రూ. 50 వేలు ఇస్తే శాంతి పూజ చేస్తాం.. ఈ విషయం ఎక్కడా చెప్పవద్దు.. చెబితే శాంతి విరుగడవుతుంది.. బిడ్డ ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుంది.. అని నమ్మబలకగా మృతుని భార్య భయపడి నా బిడ్డకు ఏమి కావద్దు, మీరడిగినన్ని డబ్బులు ఇవ్వడం నాకు చేత కాదు. చివరిగా రూ. 7500లు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకుని ఇంట్లో ఉన్న రూ. 3 వేలు ఇచ్చి, రూ.4500ల కోసం సమీపంలోని బంధువుల ఇళ్ళకు వెళ్ళగా వారి వద్ద లేకపోవడంతో బ్యాంక్‌కు వెళ్ళి ఏటిఎం కార్డు ద్వారా డ్రా చేసుకుని రాగా ఆలస్యం కాగా ఈ విషయం బయటకు పొక్కడంతో వారు పరారయ్యారు. దీంతో చుట్టు పక్కల వారు ద్విచక్ర వాహనాలపై వారిని పట్టుకోవడం కోసం ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకునే వ్యవస్థ ఉన్నంత కాలం సామాన్య ప్రజలు మోసపోతూనే ఉంటారనడానికి ఇదొక ఉదాహరణగా చెప్పవచ్చు.

ఈ విషయమై ఎస్సై ఏమన్నారంటే...
ఈ విషయమై ఆదివారం ఎస్సై బి. కొండలరావును ప్రభాతవార్త ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ తాను గ్రూప్-2 ఎగ్జామ్ కోసం ఖమ్మం వెళ్ళి వచ్చానని, వారు ఎక్కడి నుంచో వచ్చారో తెలుసా.. ఏమైనా ఫోన్ నెంబర్లు... ఉన్నాయా అని ప్రశ్నించారు. అయితే సోమవారం సిబ్బందిని పంపి వివరాలు సేకరించడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా ఏమైనా ఆధారాలు రాబట్టడం కోసం కృషిచేస్తానని అన్నారు.

# వివేకానందుని జీవితంపై విద్యార్థులకు పరీ క్ష



సత్తుపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త
రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ 6వ భక్త సమ్మేళనము ఈ నెల 28, 29 తేదీల్లో సత్తుపల్లిలో నిర్వహిస్తున్న దృష్ట్యా ఆదివారం విశ్వశాంతి లో విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిలో వివేకానందుని జీవిత చరిత్రపై పోటీ పరీక్షలు నిర్వహించారు. శ్రీరామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నవంబర్ 20న పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలను నియోజకవర్గస్థాయి పోటీలకు అనుమతించడం జరిగిందన్నారు. ఫైనల్ పోటీల విజేతలకు ఈనెల 28న స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో జరగనున్న విద్యార్థి సమ్మేళనంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు గట్టే వాసు, జి. రామకృష్ణ, విద్యా సంస్థల నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, యెదుళ్ళ మురళీకృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మంత్రి తుమ్మల కోసం ఎదురుచూపు

- ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం



తల్లాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త
నా బార్డు నిధులు రూ. 50 లక్షలతో నిర్మించిన గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గత మూడు నెలల నుంచి ప్రారంభానికి సిద్ధంగా ఉండగా ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దకు వెళ్ళగా ఆయన స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రారంభానికి ఏర్పాట్లు చేసుకోమని సూచించగా, రెండు నెలల నుండి ప్రారంభం కోసం పాలకవర్గం ఎదురుచూస్తుంది. ఇప్పటికైనా మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ తూము వీరభద్రరావు తెలిపారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్

తల్లాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త
మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీస్‌లు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి రూ. 12 వేల నగదు, ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి. కొండలరావు తెలిపారు.

## కిష్టారం లో వైద్య శిబిరం విజయవంతం





సత్తుపల్లి డిసెంబర్ 15 ప్రభాత వా ర్త
సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ హరిజనవాడ తదితర ప్రాంతాల్లో సింగరేణి ప్రభావం మూలంగా దుమ్ము దూళి ప్రభావం మూలంగా వివిధ రకాలవ్యాధులు గురవుతున్న ప్రజలకు ఉపశమనం కలగటానికి ఉచితంగా ఓ ఛానల్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎల్వీఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సత్తుపల్లి సీఐ టీ కిరణ్ ప్రారంభించారు. ఈ శిబిరానికి పై ప్రాంతాలకు చెందిన ప్రజలు 250 మంది హాజరై బీపీ షుగర్ ఈసీజీ బ్లడ్ శాంపుల్ తదితర పరీక్షలను శిబిరానికి హాజరైన సత్తుపల్లి ఎల్వీఆర్ హాస్పటల్ యజమాన్యం వనమా వాసుదేవరావు వనమా రామ్ సాయి వైద్యులు డాక్టర్ వనమా లక్ష్మణ సాయి ఎండి జనరల్ ఫైజాగ్ చెందిన ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ ఉదయభాస్కర్లు పరీక్షలు జరిపి ఉచితంగా వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగింది. గ్రామానికి చెందిన పెద్దలు ప్రముఖులు ప్రజలకుసేవా కార్యక్రమంలో ముందంజలో ఉంటూ ఉన్న నరుకుల్లా అప్పారావును ఎల్వీఆర్ హాస్పిటల్ యాజమాన్యం సన్మానించి మెమెంటోని బహుకరించారు. హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని వచ్చినప్రజలకు శిబిరానికి పరీక్షలు చేయటానికి వచ్చిన ఎల్వీఆర్ యజమాన్యానికి డాక్టర్లకు ఏ విధమైనటువంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామ ప్రముఖులు నరుకుల్లా అప్పారావు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎస్సై కవిత గ్రామానికి చెందిన కడిమల అప్పారావు హాజరైన వారిలో ఉన్నారు.

# చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలి

**-చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్**

**-మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందచేసిన చెరకు రైతు సంఘం నాయకులు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు రూ.1000లు బోనస్ ఇవ్వాలని తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేసారు. యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి రైతులకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం చెరకు ధర నిర్ణయం పాత షుగర్ రికవరి విధానం ఆధారంగానే నిర్ణయించాలని ఆయన చెప్పారు. చెరకు రైతుల సమస్యల పరిష్కారం విషయమై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలంగాణ



చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కల్సి వినతిపత్రం అందచేసినట్లు ఆసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చా నర్సింహరావు ఆదివారం స్దానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో చెరకు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో చెరకు పంట సాగు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన చెప్పారు. చెరకు పంట సాగును మరింతగా పెంచేందుకు ప్రభుత్వం చెరకు రైతులను తగిన విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. రాష్ట్రంలో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తుల వలన రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల ఆదాయం పొందుతుందని ఇందులో 20శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం క్రింద బోనస్‌గా చెల్లించాలని ఆయన చెప్పారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై స్పందించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటశాఖ పరిధిలో ఉందని చెప్పారు. అయినా, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు తాతా భాస్కర్‌రావు, రచ్చా నర్సింహరావు, యలమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేమెంట్స్ కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

**నిధులు విడుదల చేయని ప్రభుత్వం**

**24 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తైన పనులు పెండింగ్లో సుమారు కోటి రూపాయల మన ఊరి మనబడి పనుల బిల్లులు**

**పాఠశాలలకు తాళాలు వేస్తామంటున్న బాధితులు?**

*కారేపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యం మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని గతంలో జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే



పాఠశాలలకు తాళాలు వేసి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగాప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీల, నిర్మాణం తాగునీటి సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు



పైగా పెండింగ్ బిల్లులు రావలసి ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతి హచ్కు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులు జరిగాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తయిన పనులకు బకాయిలు చెల్లించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలో ప్రారంభించే లోపు పూర్తి జాగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేనిర్మాణాల్లో అపశృతి! విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

*సత్తుపల్లి ప్రభాతవార్త*

ఖమ్మం టు దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 163 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న నియోజకవర్గం పరిధిలోని ఏంసూరు మండలంలోఈ హైవే రోడ్డు పనుల్లో అపశృతి జరిగే ఆదివారం కార్మికుడు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. ఏంసూరు ఎస్సై మేడ వీర ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రగుంటపాడు సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే వారు బ్రిడ్జి నిర్మాణాలు నిర్వ ఇస్తున్నారు. ఈ బ్రిడ్జి పైనుంచి 11 కెవి విద్యుత్తు లైను బ్రిడ్జి నిర్మాణా పనులు వద్ద పనులు చేస్తున్న ఓ కార్మికుడు విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి బ్రిడ్జి పైనుంచి కార్మికుడు కిందపడటంతో తోటి కార్మికులు వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా వంగర మండలం మగ్గురు గ్రామానికి చెందిన రెడ్డి భాస్కరరావు( 37) గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారు వద్ద పనులు చేయడానికి వచ్చి ఉన్నాడు. ఎప్పటిలాగే మండలంలోని ఎర్రగుంటపాడు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనులు చేస్తుండగా శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై



చనిపోయాడని మృతునికి భార్య ఇద్దరు పిల్లలు సంతానం మృతుని మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరప్రసాద్ చెప్పారు. పెద్ద ఎత్తున జరుగుతున్నటువంటి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాలు పనుల ప్రాంతంలో గుత్తేదారు కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాల్సి ఉండగా అలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే బ్రిడ్జి నిర్మాణాల వైపు ఉన్న 11 కెవి విద్యుత్తు లైను వైర్లు తగిలి ప్రమాదం సంభవించి ఆ నిరుపేద కుటుంబ యజమాని అకాల మృత్యువాత గురవటంతో ఆ కుటుంబీకులు భవిష్యత్తు రోడ్డును పడిందని భార్య పిల్లలు అరణ్య రోదన కు గురయ్యారు. గుత్తేదారు ఇప్పటికైనా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదభరితమైన సంఘటనలు జరక్కుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కార్మికులు కోరుతున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బిజెపి బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:* బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లాగా పని చేయాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మండల బిజేపి బూత్ కమిటి ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి నరేందర్‌రావు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలం లోని వివిద గ్రామాల బూత్ కమిటిల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను ఆయన అందచేసారు. ఈ సందర్బంగా తక్కెళ్ళపల్లి నరేందర్‌రావు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో బిజేపి పార్టీని విస్తరింప చేయాలని ఆయన చెప్పారు. రాభోయే స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపి పార్టీ అత్యధిక స్దానాలను గెలుపొందె విధంగా బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు బాజా రామకృష్ణ, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, ఎలిగేటి నర్సింహరావు, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, కూరపాటి రామాచారీ, పులిమి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆర్దికంగా అభివృద్ధి చెందాలి




*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:* దివ్యాంగులు ఆర్దికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందని బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు ఎస్ఆర్‌డిఎస్ ఎనేబల్ ఇండియా సంస్ద ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి శిక్షణ పై అవగాహన, మార్గదర్శక సూచనల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్‌డిఎస్ ఎనేబల్ ఇండియా సంస్ద ప్రతినిధి గడ్డం రాంబాబు, నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దివ్యాంగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో దాదాపు వంద మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కొంగర నారాయణరావు, ఎస్ఆర్‌డిఎస్ ప్రతినిధి ధరావత్ జానకి, సాయికిరణ్, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ ఆదివాసి గ్రామాలపై డ్రోన్ దాడుల కలకలం

## ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గిరిజనుల జీవనం





**చర్ల : డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య నిత్యం భీకర పోరు సాగుతుంది. మావోయిస్టుల ఉనికి తెలుసుకునేందుకు అక్కడ పోలీసు అధికారులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. మావోయిస్టుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడుతున్నారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం లోని సుక్మా, బీజాపూర్ జిల్లాలలో ఆదివాసి గ్రామాలపై భద్రతా బలగాలు నిత్యం డ్రోన్ రాకెట్ లాంచర్లతో దాడులు నిర్వహిస్తుండటంతో అక్కడి ఆదివాసీలు భయాందోళన నడుమ జీవనం సాగిస్తున్నారు. సుక్మా జిల్లా లోని రాయగూడెం బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గొమ్ముగూడెం గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుల నుండి పెద్ద ఎత్తున రాత్రి పగలు తేడా లేకుండా డ్రోన్లు రాకెట్ లాంచర్లతో ఆదివాసి గ్రామాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదివాసీలు అందోళన చెందుతున్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడవులను ఆదివాసీలకు కాకుండా చేయడం ఎంత వరకు సమంజసమని నిలదీస్తు న్నారు. బాంబ్ దాడుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. అత్యంత దారుణంగా గ్రామాలపై పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆదివాసీలు వాపోతున్నారు. మావోయిస్టులతో ఎటువంటి సంబంధాలు లేని వారిని సైతం బేస్ క్యాంపుల దగ్గరకు తీసుకువెళ్లి రోజుల తరబడి అదుపులో ఉంచి పోలీసులు నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. రాకెట్ లాంచర్లతో మరు భూమిని యుద్ధభూమిగా మారుస్తున్నారని స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా బ్రతకలేక గిరిజనులు నలిగిపోతున్నారని ఆదివాసీ సం ఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కరువ మం టే కప్ప కోపం విడువ మంటే పాము కోపం అన్న చందంగా అటవీ గ్రామాల ప్రజల జీవితా లు అటు పోలీసులకు ఇటు మావోయి స్టులకు మధ్య నలిగిపోతున్నాయని ఇకనైనా ఉన్నతాధి కారులు చొరవచూపి అడవితల్లిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలను కాపాడాలని కోరుతున్నారు.



# ఆదివాసి సాంప్రదాయ సంస్కృతులు ఉట్టిపడేలా టూరిజం అభివృద్ధి

## ఆదివాసి వంటకాలను రుచిచూసిన జిల్లా కలెక్టర్
## ఆదివాసీలతో కలిసి సాంప్రదాయ నృత్యంలో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త**



ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా దుమ్ముగూడెం మండలంలోని బొజ్జికుప్ప పాత నారాయణరావుపేట గ్రామాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు ఆదివారం సాయంత్రం దుమ్ముగూడెం మం డలంలోని మారు మూల గ్రామాలైన



బొజ్జికుప్ప నారాయణ రావుపేట గ్రామాలను ఆయన సందర్శించారు ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం అప్పటి వంటకాలు మట్టి ఇల్లు చేపల చెరువులు విల్లంబులు గిరిజన నృత్యాలు తో టూరిస్టులను ఆకర్షించేలా ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలని అందుకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని ఆ గ్రామాల ప్రజలకు తెలిపారు వచ్చే ముక్కోటి సంక్రాంతి పర్వదినాల సందర్భంగా భద్రాచలం పర్ణశాల వచ్చే యాత్రికులు బొజ్జికుప్ప నారాయణరావుపేట వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ లోపు ఈ ప్రాంతంలోని టూరిస్టులను ఆకర్షించేలా పలు అభివృద్ధి పనులు చేయాలని ఆయన గ్రామస్తులకు అధికారులకు తెలిపారు తొలుత ఆ గ్రామాలకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు సాంప్రదాయ ఆదివాసి కొమ్ము నృత్యాలు తో ఆదివాసీలు స్వాగతం పలికారు వారితో కలిసి జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయ నృత్యాన్ని చేశారు ఆదివాసీలు జరుపుకునే విధంగా మంటలు వేసి మంటల చుట్టూ వారితో కలిసి నృత్యం చేశారు అనంతరం ఆదివాసీలు వంటకాలు అయిన రాగి జావ జొన్న జావ గటక పచ్చికూర బొద్దు కూర అలిచంద పప్పు పచ్చిపులుసు పెసరపప్పు బొద్దుకూరలో ఎండి చేపలు పచ్చిచేపల పులుసు తదితర సాంప్రదాయ వంటకాలను ఆయన రుచి చూశారు గిరిజనులు తయారు చేసిన విల్లంబులు మంచెలు ఉయ్యాల బొజ్జకుప్ప చెరువులో బోటు షికారు జిల్లా కలెక్టర్ ను ఆకర్షించాయి ఈ ప్రాంతం టూరిస్టులను ఆకర్షించేలా రేలా పాటలు పరిశుభ్రమైన వంటకాలు అందించాలని గ్రామస్తులకు తెలిపారు కలెక్టర్ సూచన మేరకు ఆ గ్రామాల్లో చేపల చెరువులు మంచెలు ఉయ్యాల మట్టి ఇల్లు నిర్మించుకుంటున్నారు టూరిజం అభివృద్ధి చెందితే ఈ ప్రాంత ప్రజలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో హేమంతి ని గిరిదావర్ కల్లూరి వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు కూరం బొర్రయ్య కూరం వెంకటేష్ కొమరం ముద్దరాజు పలువురు బొజ్జకుప్ప పాత నారాయణరావుపేట గ్రామస్తులు పాల్గొన్నారు



# నిత్యాన్న దానానికి విరాళం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు కు చెందిన ఎనమర్తి రామకృష్ణ రూ. 1,20,000 విరాళం సమర్పించారు. ఆదివారం శ్రీ స్వామివారి దర్శనార్థం భద్రాచలం విచ్చేసిన ఆయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ధాతకు దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మీ తాయరా అమ్మవారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం గావించారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలి




## - ప్రతిగ్రామంలో శతాబ్ధి సంబరాలు ఘనంగా జరపాలి
## - పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ వేగవంతం చేయాలి
## - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్‌పాష

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్15**
స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, సహాయకార్యదర్శుల సంయుక్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని, అవసరమైతే ఒంటరిగా పోటీచేసేందుకు కూడా సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పోరాటాలవైపు నడిపించాలన్నారు. పాలకులు ఇచ్చిన హామీల అమలుకోసం ఉద్యమించాలని, సంక్షేమపథకాలు ప్రతి అర్హునికి చేరేవిధంగా పార్టీ శ్రేణులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సీపీఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ప్రతిగ్రామంలో శతాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 30న పార్టీ శతజయంతి ప్రారంభసభ నల్గొండలో జరుగుతు ందన్నారు. పార్టీ సభ్యత్వ పునరుద్ధరణను వేగవంతం చేయాలన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై గ్రామస్థాయి నుంచి ప్రజా ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డిపుల్లారెడ్డి, ఎస్డీ సలీం, కె.సారయ్య, మున్నా లక్ష్మీకుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకటేశ్వరరావు, ఎస్.శ్రీనివాస్, డి.శంకర్, చంద్రగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సుక్మా జిల్లాలో మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల : డిసెంబర్15, ప్రభాతవార్త :**



ఛత్తీస్ ఘఢ్ ప్రభుత్వ నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం "నియాద్ నెలా నార్" పథకం ప్రభావంతో అంతర్గత ప్రాంతాల్లో నిరంతరం కొత్త భద్రతా శిభిరాలను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతా బలగాల ప్రభావంతో వరుస లొంగుబాట్లు జరుగుతున్నాయని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ ఛవాన్ తెలిపారు.ఆదివారం మావోయిస్టు దంపతులతో పాటు ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయినట్లు ఆయన తెలిపారు.లొంగిపోయిన వారిపై పదిహేను లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్ అందరికీ ప్రోత్సాహకాలు దుస్తులు మరియు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని అదే విధంగా ఛత్తీస్ ఘఢ్ ప్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం కింద ఒక్కొక్కరికి ఇరవై ఐదు వేలరూపాయలు అందజేస్తామని అన్నారు.